వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 25 జనవరి 2026 | 16 పేజీలు






## మెరుగైన రవాణా సౌకర్యమే

# ప్రభుత్వ ధ్యేయం

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.: మహాజాతర 2026 ఏర్పాట్లలో భాగంగా మేడారంలో రవాణా మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మేడారాన్ని సందర్శించి తాత్కాలిక ఆర్టీసీ బస్‌స్టాండ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మేడారం జాతరకు భక్తుల రద్దీ గణనీయంగా పెరిగే అవకాశమున్న నేపథ్యంలో నాలుగు వేల ఆర్టీసీ బస్సులను ప్రణాళికబద్ధంగా నడుపుతున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు వెంటనే పెంచేలా రవాణా శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందన్నారు. జాతర ప్రయాణ సేవల నిర్వహణ కోసం వందలాది మంది అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు.

2లో



మేడారంలో తాత్కాలిక ఆర్టీసీ బస్‌స్టాండ్ ప్రారంభం. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్





## పేద ప్రజల మేలే .. ప్రజా ప్రభుత్వ

# లక్ష్యం

- 25 వేల కోట్ల రుణాల మాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వాది
- భూపాలపల్లి అభివృద్ధికి రూ.6 కోట్లతో శంకుస్థాపన
- రాష్ట్ర వ్యవసాయ, చేనేత, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2లో

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి: ప్రతి పేదవానికి మేలు జరగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. శుక్రవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ కూడలిలో రూ.6 కోట్లతో చేపట్టనున్న కూడళ్ళు అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భారత్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ, వడ్డీలేని రుణాలు, చేనేత రుణాలు మాఫీ ఉత్తర్వులను అందజేశారు.



16లో

## మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు

# కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి

-కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేసిన

-మంత్రి పొన్నం ప్రభాకర్, వేం నరేందర్‌రెడ్డి




# మెరుగైన రవాణా సౌకర్యమే ప్రభుత్వ ధ్యేయం

### మేడారంలో తాత్కాలిక ఆర్టీసీ బస్‌స్టాండ్ ప్రారంభం.

### రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

మహాజాతర 2026 ఏర్పాట్లలో భాగంగా మేడారంలో రవాణా మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ క్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మేడారాన్ని సందర్శించి తాత్కాలిక ఆర్టీసీ బస్‌స్టాండ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, మేడారం జాతరకు భక్తుల రద్దీ గణనీయంగా పెరిగే అవకాశమున్న నేపథ్యంలో నాలుగు వేల ఆర్టీసీ బస్సులను ప్రణాళికబద్ధంగా నడుపుతున్నట్లు తెలిపారు. అవసరాన్ని బట్టి మరిన్ని బస్సులు వెంటనే పెంచేలా రవాణా శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందన్నారు. జాతర ప్రయాణ సేవల నిర్వహణ కోసం వందలాది మంది అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా నియమించినట్లు తెలిపారు.

**జనవరి 20 నుంచి మొదలైన ఆర్టీసీ సేవలు**

ఫిబ్రవరి 1 వరకు జాతర ముగింపు వరకు ప్రయాణ సేవలు నిరంతరంగా కొనసాగుతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ కాలంలో భక్తులకు రవాణా సౌకర్యాలతో పాటు భద్రత, ఆరోగ్య సహాయం వంటి అంశాల్లోనూ అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, కార్యనిర్వాహక సంచాలకులు సహా ఉన్నతాధికారులంతా జాతర విజయవంతానికి అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. భక్తులు తమ ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా పూర్తి చేసుకోవాలంటే ఆర్టీసీ బస్సులనే వినియోగించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. స్వంత వాహనాలతో వస్తే దూరంగా వాహన నిలుపుదల, ఎక్కువ నడక వంటి ఇబ్బందులు తప్పవని, ఆర్టీసీ బస్సులు గద్దెలకు సమీపంలోనే దించుతాయని తెలిపారు. భద్రతాపరంగా ఆర్టీసీ ప్రయాణమే మరింత నమ్మకమైనదని అన్నారు.

**తప్పిపోయే పిల్లల గుర్తింపు వ్యవస్థ వినియోగించాలి.**

జాతర సమయంలో చిన్న పిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పిల్లల గుర్తింపు వ్యవస్థను ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని మంత్రులు సూచించారు. ఈ విధానం ద్వారా తప్పిపోయిన పిల్లలను వేగంగా గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించే అవకాశం ఉంటుందని తెలిపారు.

**శాశ్వత బస్‌స్టాండ్‌కు చర్యలు. మంత్రి సీతక్క**

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, 2024లోనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారం జాతరకు శాశ్వత రవాణా మౌలిక వసతులు కల్పించాలనే దూరదృష్టితో ముందడుగు వేశారని గుర్తు చేశారు. ప్రతి జాతర సమయంలో తాత్కాలిక ఏర్పాట్లతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దీర్ఘకాలిక పరిష్కారంగా శాశ్వత ఆర్టీసీ బస్‌స్టాండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి ఏడాది జాతర సందర్భంగా అధిక సంఖ్యలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయడమే



మేడారంలో తాత్కాలిక బస్ స్టేషన్ ను ప్రారంభిస్తున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్క.

కాకుండా, ఈసారి మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా మేడారానికి వచ్చి రవాణా ఏర్పాట్లను పరిశీలించడం అభినందనీయమని పేర్కొన్నారు. భక్తులు, ప్రయాణికులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఏటూరునాగారంలో శాశ్వత బస్ డిపో ములుగు జిల్లాలో సంవత్సరాలుగా బస్ డిపో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో దాదాపు ఐదు కోట్ల రూపాయల వ్యయంతో శాశ్వత బస్ డిపోను మంజూరు చేసినందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంత్రి సీతక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఏటూరునాగారంలో ఏడు కోట్ల రూపాయల వ్యయంతో ఆర్టీసీ బస్ డిపోను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఏటూరునాగారంలో డిపో ఏర్పాటు చేస్తే అటవీ ప్రాంతాలు, భద్రాచలం, మంగపేట, వాజేడు, వెంకటాపురం తదితర ప్రాంతాలకు సమగ్ర రవాణా సౌకర్యాలు అందుతాయని తెలిపారు. అలాగే మంగపేట, ములుగు తదితర మండలాల్లో చిన్న బస్‌స్టేషన్లను కూడా మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బీసీ సంక్షేమ శాఖ ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రణాళిక ప్రకారం మేడారం అభివృద్ధి మేడారం జాతర ఏర్పాట్లలో భాగంగా చేపడుతున్న నిర్మాణాలు, షెడ్లు, క్యూలైన్ల రూపకల్పన పూర్తిగా ముందస్తు ప్రణాళికకు అనుగుణంగా సాగుతున్నాయని మంత్రి తెలిపారు. జాతర సమయంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన షెడ్లను ప్రస్తుతం వినియోగంలోకి తీసుకువస్తున్నామని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని వాటిని తిరిగి అమర్చుకునేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. గద్దెల ప్రాంగణాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళిక రూపొందించామని, జాతర అనంతరం అవసరమైతే కొన్ని షెడ్లను తొలగించి మరింత అనుకూలమైన ప్రాంతాల్లో తిరిగి ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇందుకోసం షెడ్ల నిర్మాణాన్ని బోల్టు, నట్లు ఉపయోగించే విధంగా రూపొందించామని పేర్కొన్నారు.

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ బలరాం నాయక్..**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ, ఏటూరునాగారంలో ఆర్టీసీ డిపో మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. డిపో ఏర్పాటుతో అటవీ ప్రాంత ప్రజలకు, భక్తులకు శాశ్వత రవాణా పరిష్కారం లభించిందన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం రాష్ట్ర చరిత్రలోనే కీలక నిర్ణయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉన్నతాధికారులు, మునిషేకర్ ఎడ్, సోలోమన్, వెంకన్న, శ్రీధర్, విజయభనువు, భాను కిరణ్, పలు విభాగాధిపతులు, ప్రాంతీయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





బస్ స్టేషన్ ఆవరణలో టికెట్ కౌంటర్ కేంద్రాలు, నిలువెత్తు బంగారం సమర్పించుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్.

## మేడారం వనదేవతల చెంత జిల్లా కలెక్టర్...

### -కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు

### -అమ్మవార్లకు 'ఎత్తు బంగారం' సమర్పణ..

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి మేడారంలోని శ్రీ సమ్మక్క-సారలమ్మ వన దేవతలను దర్శించుకున్నారు. శనివారం ఉదయం మేడారం చేరుకునకన కలెక్టర్ దంపతులకు, వారి కుటుంబ సభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు.

**-అమ్మవార్లకు 'ఎత్తు బంగారం' సమర్పణ..**

అనంతరం కలెక్టర్ రాహుల్ శర్మ గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క-సారాలమ్మలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా తన మొక్కును చెల్లించుకుంటూ వనదేవతలకు తన బరువుకు సమానమైన 'ఎత్తు బంగారం'(బెల్లం) సమర్పించారు. అనంతరం ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

**-ప్రజల శ్రేయస్సు కోసమే...**

దర్శనం అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ..వనదేవతల ఆశీస్సులు జిల్లా ప్రజలందరికీ ఉండాలపి కోరుకున్నట్లు తెలిపారు. జిల్లాలో పాడిపంటలు సమృద్ధిటగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అలాగే జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ప్రత్యేకంగా వేడుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమలో కలెక్టర్ సతీమణి, కుటుంబ సభ్యులతో సహా అధికారులు, సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.



### పేద ప్రజల మేలే ..

# ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### -25 వేల కోట్ల రుణాల మాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వాది

### -రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

### - భూపాలపల్లి అభివృద్ధికి రూ.6 కోట్లతో మంత్రి శంకుస్థాపన

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి

ప్రతి పేదవానికి మేలు జరగాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. శుక్రవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ కూడలిలో రూ.6 కోట్లతో చేపట్టనున్న కూడళ్ళ అభివృద్ధి, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం భారత్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ, వడ్డీలేని రుణాలు, చేనేత రుణాలు మాఫీ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ..ఇల్లు లేని ప్రతి నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున కేటాయించామని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాల పాటు పేదలకు ఇళ్లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎక్కడా వెనుకడుగు వేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 25 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు పంపిణీ చేశామని, చేనేత కార్మికులకు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని తెలిపారు. పేదలకు సన్నబియ్యం అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణేనని, రూ.13 వేల కోట్లతో ఈ పథకం అమలవుతోందన్నారు. రైతులకు సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తూ ఇప్పటివరకు రూ.3,000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకుని నిక్కచ్చిగా చెల్లిస్తున్నారని అభినందించారు. పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. గోదాములకు శంకుస్థాపన చేయడం సంతోషకర మని, రైతులు పండించిన ధాన్యాన్ని భద్రపరిచేందుకు ప్రభుత్వం గోదాములు మంజూరు చేసిందన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి రోడ్లు, రైల్వే, ఆలయాలు, విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..భూపాలపల్లి మున్సిపాలిటీలోని 30 వార్డుల్లో అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. చిరు వ్యాపారుల కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి రూ.6 కోట్లతో శంకుస్థాపన చేశామని, భూపాలపల్లి బైపాస్ రోడ్డుకు రూ.500 కోట్లు, భూపాలపల్లి నుండి గుడెప్పాడు వరకు నాలుగు లైన్ల రోడ్డుకు రూ.664 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. విద్యాభివృద్ధి కోసం రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపడు తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. భూపాలపల్లి మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇళ్లు మంజూరైన వారు వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని, ప్రతి సోమవారం పురోగతి సమీక్ష చేస్తామని తెలిపారు. అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, రాష్ట్ర వేర్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, చిట్యాల మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీదేవి, ఆర్డీవో హరికృష్ణ, డీఆర్‌డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.





# విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి

## -జాతీయ రహదారుల సంస్థ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ భరద్వాజ్

నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త



విద్యాభివృద్ధి తోనే దేశాభివృద్ధి చెందుతుందని అందుకు, విద్యా ప్రమాణాలు పెంచాలని జాతీయ రహదారుల సంస్థ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కీర్తి భరద్వాజ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా, పిడిఆర్ కన్స్ట్రక్షన్ సహకారంతో సుమారు 4 లక్షల ఖర్చుతో నిర్మాణం చేసిన నీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం, భరద్వాజ్ అందించిన లక్ష రూపాయల ఖర్చుతో బాలికలకు ఆటల దుస్తులు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కీర్తి భరద్వాజ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో విద్యాభివృద్ధి చెందిన దేశాలలోనే సాంకేతికంగా అభివృద్ధిలో ముందంజలో ఉన్నాయన్నారు. పిడిఆర్ కన్స్ట్రక్షన్ వారు పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రకాల సౌకర్యాలతో చదువుకోవాలని లక్ష్యంతో పిడిఆర్ సంస్థ విద్యాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. దాతల అందించిన సహకారంతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, మండల విద్యాధికారి కొర్ర సారయ్య, పీడియా సీనియర్ హైవే ఇంజనీర్ రామాంజనేయరెడ్డి సూపర్వైజర్లు శ్రావణ్ కుమార్ రెడ్డి సాయి కిరణ్,సంజీవని ఆశ్రమ పాఠశాల డైరెక్టర్ మోహన్ రావు,ఉపాధ్యాయులు బిక్షపతి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండివోను కలిసిన నూతన సర్పంచ్



దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త

మండలంలోని చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ఇటీవల సర్పంచ్‌గా గెలుపొందిన ఆరెల్లి లత వీరేషం గౌడ్ శనివారం మండల అభివృద్ధి అధికారి ఎంపిడివో డా.లెక్కల అరుందతిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపిడివోను శాలువాతో సన్మానించారు సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. ప్రజల ఐక్యతతో గ్రామాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొమ్మినేని సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేష్‌కుమార్ పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డి మృతి తీరని లోటు

గీసుగొండ ప్రభాతవార్త.



గుండెపోటుతో అకాల మరణం చెందిన కామ్రేడ్ చలమల్ల గోపాల్ రెడ్డి మృతి ఎంసీపీఐయు పార్టీకి తీరని లోటని గీసుగొండ మండల కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఓంకార్ నగర్ కాలనీలో గత నాలుగు సంవత్సరాలుగా పార్టీ సభ్యుడిగా, సహాయ కార్యదర్శిగా సేవలందించిన గోపాల్ రెడ్డి పార్టీ పిలుపులకు చురుగ్గా స్పందిస్తూ క్రమశిక్షణ గల కార్యకర్తగా గుర్తింపు పొందారని నేతలు గుర్తుచేశారు. ఆయన చూపిన ప్రేమ, సేవలు ఎప్పటికీ మరువలేనివని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కామ్రేడ్ కుంభం సుకన్య, కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి, గీసుగొండ మండల కార్యదర్శి కామ్రేడ్ కనకం సంధ్య, సహాయ కార్యదర్శి గూడ సురేష్‌తో పాటు మండల, గ్రామ, మహిళా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాజా ఏకాంబరానికి జీకే లో బిరుదుప్రధానం

రఘునాథపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :

రఘునాథపల్లికి చెందిన పసునూరి సురేష్ రమ్య దంపతుల కుమారుడు రాజా ఏకాంబరం కరీంనగర్‌లోని కళాభారతిలో జరిగిన జాతీయస్థాయి కల్చరల్ ఫెస్టివల్‌లో పాల్గొని జనరల్ నాలెడ్జ్ పోటీలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో మొదటి బహుమతి సాధించడంతో సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో బాలునికి రాష్ట్రస్థాయి బాలమిత్ర 2025 బిరుదు ప్రధాన కార్యక్రమం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో శుక్రవారం శ్రీ వలుస సుభాష్ చంద్రబోస్ చేతుల మీదుగా బాలమిత్ర బిరుదు ప్రధానం చేసి ప్రశంసాపత్రాన్ని అందించారు. అవార్డు సాధించినందుకు ఘనంగా సన్మానించారు. దీంతో స్థానికులు పలువురు రాజా ను అభినందించారు.

## ఎమ్మెల్యే పల్లాను దూషించడం అప్రజాస్వామికం



తరిగొప్పుల, జనవరి 24 ప్రభాతవార్త :

జనగామ సుందరీకరణ పనుల ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క పర్యటనలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడి అప్రజాస్వామికమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నా మని మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చిలివేరు లింగం అన్నారు. తరిగొప్పులలో శనివారం మాట్లాడుతూమంత్రి సీతక్క సమక్షంలోనేశాసనసభ్యుడిపై కాంగ్రెస్ కొమ్మూరి వర్గం నాయకులు ప్రోటోకాల్ తప్పి, దాడికి యత్నించి, రౌడీయిజం చేయడం ఎంతవరకు సమంజసమో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ఇలాంటి దిగజారుడు చర్యలకు పాల్పడితే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు. ఇటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తాళ్లపెల్లి పోశయ్య, జూమ్లా నాయక్, మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్, అంకం రాజారాం, అక్కరాజుపల్లి సర్పంచ్ మంచినీళ్ల రాజు, కొత్తతండ సర్పంచ్ భూక్యా ధనుష్, చింతల జైపాల్, నేతుల సత్తయ్య, బత్తిని సురేందర్, ఎదునూరి నరసింహులు, భూస యాదగిరి, చిలువేరు సతీష్, యాదయ్య, రాంప్రసాద్, భూక్య సక్రు పాల్గొన్నారు.

## రోడ్డుభద్రతలపై అవగాహన

తరిగొప్పుల, జనవరి 24 ప్రభాతవార్త :

రోడ్డు భద్రత, ప్రమాద నివారణపై అందరూ అవగాహనా కలిగి ఉండాలని జిల్లా అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్వేత, మండల విద్యాధికారిణి జానకి అన్నారు. తరిగొప్పులలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో శనివారం రోడ్డు భద్రతల పై అవగాహనా కల్పిస్తూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం పనికి రాదని, రోడ్డు ప్రమాద నివారణకు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. విద్యార్థులకు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రత కల్పనపై వ్యాసరచన,చిత్ర లేఖణం పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం పాలెపు విజయ, రవి, కుమారస్వామి, అరుణాదేవి, నాగరాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివితేనే ఉన్నతస్థాయికి

బచ్చన్నపేట, జనవరి 24 ప్రభాతవార్త :

ప్రతీ విద్యార్థి పట్టుదలతో చదివితేనే జీవితంలో ఉన్నతస్థాయికి ఎదుగుతారని ఆలీంపూర్ సర్పంచ్ పాకాల నాగలక్ష్మి అన్నారు. శనివారం ముస్త్యాల సుగంధిని గ్రూపు-1లో ఏటీవోగా ఉద్యోగం సాధించిన నేపథ్యంలో ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. సుగంధిని తల్లితండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులని వారి సలహాలు, సూచనలతో, స్ఫూర్తితో ఆమె పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగం సాధించిందన్నారు. సమాజంలో మంచి గుర్తింపు రావాలంటే ప్రభుత్వఉద్యోగం సాధించాలన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు నిర్మల రవికుమార్ ప్రతీఏడాది పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన ఎస్సీ వర్గానికి చెందిన ఒకరికిరూ.5వేలు పారితోషికం అందిస్తామన్నారు. ఇంటర్లో అన్ని వర్గాలకు చెందిన వ్యక్తికి రూ.5వేలు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో గణేశ్, మమత బాలయ్య, స్వప్నసాగర్,వంగాల శ్రీకాంత్రెడ్డి, జైపాల్‌రెడ్డి, ఉపేందరరెడ్డి, అశ్విన్‌కుమార్, పాకాల సుధాకర్ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నాడు మాట ఇచ్చాడు నేడు ఆ మాట నిలుపుకున్న సర్పంచ్

నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో గ్రామస్తులు సర్పంచి ఎన్నికైన తర్వాత మా ఆంజనేయ స్వామి దేవాలయానికి పైకప్పు వేయించాలని కోరడంతో నాడు మాట ఇచ్చినా సర్పంచ్ అభ్యర్థి గెలుపొందిన అనంతరం నేడు ఆంజనేయ స్వామి దేవాలయానికి మాట ప్రకారం కప్పు వేయించి గ్రామస్తుల మండల పొందారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామ సర్పంచ్ గా ఇటీవల గెలుపొందిన పల్నాటి మూర్తి సర్పంచ్ ఎన్నికలకు ముందు ప్రచారంలో భాగంగా శివారు గ్రామమైన పద్మాపురం గ్రామస్తులు మా గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయానికి పైకప్పు లేకపోవడంతో ఎండకు వానకు స్వామి పై కప్పు లేకుండా ఉండవలసిన పరిస్థితి నెలకొందని గ్రామస్తులు సర్పంచ్ మూర్తి దృష్టికి తీసుకవెళ్లారు. ఎన్నికల్లో గెలుపొందిన 100 రోజుల్లో ఆంజనేయ స్వామి దేవాలయానికి పైకప్పు వేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చాడు. హామీ ప్రకారం ఆంజనేయ స్వామి దేవాలయానికి తన సొంత ఖర్చులతో సుమారు రెండు లక్షల పైన వెచ్చించి శనివారం దేవాలయానికి కప్పు సర్పంచ్ మూర్తి వేయించాడు. ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి ఎన్నికల అనంతరం దేవాలయానికి పైకప్పు వేయించి మాట నిలుపుకున్న సర్పంచ్ మూర్తిని గ్రామస్తులు అభినందించారు.

## చిన్న పిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త



పుట్టిన శిశువులకు టీకాలు వేయిస్తే ఎలాంటి వ్యాదులు దరిచేరవని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో శనివారం ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఐరన్ మాత్రలు వేసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.పృథ్వీరాజ్ పంచాయతీ కార్యదర్శి కావ్య, ఏఎన్ఎం బుజ్జమ్మ, ఆశా కార్యకర్తలు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## నీటితో ప్రజలు ఇబ్బంది పడవద్దు

దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త

గ్రామంలో ప్రజలకు నీటి సమస్యతో ఇబ్బందులు పడవద్దని ప్రాథమిక సర్పంచ్ జంగిలి రాజు అన్నారు.



మండలంలోని గుడ్డెల్గులపల్లి గ్రామంలో శనివారం దేవాలయ ప్రాంతంలో కొత్తగా హ్యాండ్ పంపును ప్రారంభించారు. అనంతరం పనిచేయి చేతిపంపును మరమ్మత్తు చేయించారు. రాభోయే వేసవి కాలంలో నీటి ఎద్దడి ఉండకుండా ఉండాలని ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి రవి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాటారం వార్త

# బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

## -జాతీయ బాలికా దినోత్సవంలో అధికారుల పిలుపు

## -కేజీబీవిలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లిలోని కేజీబీవిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలతో, జిల్లా సంక్షేమ అధికారిణీ మల్లేశ్వరి గారి సూచనలతో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జీసీడీఓ శైలజ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళ సాధికారత ఇంచార్జ్ కో–ఆర్డినటర్ క్రిష్ణ మాట్లాడుతూ..బాలిక కడుపులో ఉన్నప్పటి నుండి పుట్టి, పెరిగే వరకు వారికి సంక్షేమ శాఖ అండగా నిలుస్తుందని, బాలికలకు అంగన్వాడి సెంటర్ల ద్వారా పోష్టిక ఆహారం అందించడం, ఫ్రీ స్కూల్ విద్యని అందించడంపై చదువులకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు తల్లి తండ్రులు లేని పిల్లలకి మిషన్ వాత్సల్య ద్వారా నెలకి 4,000 రూపాయలు 70 మందికి అందించడం జరుగుతుందని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 1098,181 గురించి, బాలికల రక్షణ, విద్యా ప్రాముఖ్యత గురించి వివరించారు. జెండర్ స్పెషలిస్ట్ అనూష మాట్లాడుతూ..పిల్లలలో ఏకాగ్రత, పోటీతత్వం, సమన్వయం పిల్లలలో తప్పకుండా ఉండాలని ఈ మూడు పిల్లలలో ఉంటే ఏదైనా సాధించగలరని తెలిపారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమం గురించి వివరించారు. ఈ పథకం లింగ వివక్షతను తగ్గించడం కోసం తీసుకురావడం జరిగిందని, ఈ పథకంలో భాగంగా వివిధ రకాలైన కార్యక్రమాలు మా శాఖ తరపున నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలన్నింటినీ పిల్లలు సద్వినియోగపర్చుకోవాలని తెలపడం జరిగింది. జీసీడీఓ శైలజ మాట్లాడుతూ..ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఈ కాలంలో మొబైల్ ఫోన్స్ వాడకం ఎక్కువగా ఉందని, అది పిల్లలపై ప్రభావం చూపుతుందని, సాధ్యమైనంత మేరకు మొబైల్ ఫోన్ వాడకం పిల్లలు తగ్గించాలని సూచించారు. ఇప్పటి సమాజం మారినప్పటికీ కొన్నిచోట్ల వివక్షతలు జరుగుతూనే ఉన్నాయన్నారు. అలా వివక్షతకి బాలికలు గురైతే ప్రశ్నించాలని తెలిపారు తదుపరి ఛాంపియన్స్‌కి సన్మానం చెయ్యడం, తరువాత విద్యార్థినీలతో ప్రతిజ్ఞ చేపించడం జరిగింది. మహిళ సాధికారత సిబ్బంది మమత సురేష్, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

## -కూలీల పొట్టగొడుతున్న బిజెపి ప్రభుత్వం

## -ఉపాధి కూలీలకు కాంగ్రెస్ నాయకుల సంఘీభావం

మహదేవపూర్, జనవరి 24, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై టీపీసీసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి పని చేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనిదినాలు తగ్గడం, వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం వల్ల తాము ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూలీలు కాంగ్రెస్ నాయకులకు విన్నవించారు. దీనిపై నాయకులు కూలీలకు సంఘీభావం ప్రకటించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్ మాట్లాడుతూ..గ్రామీణ పేదల జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ ప్రభుత్వం కావాలనే నిర్వీర్యం చేస్తూ ఉపాధి హామీ కూలీల పొట్ట కొడుతుందని, ఆరోపించారు. కూలీలకు పనిదినాలు తగ్గించడం, వేతనాల చెల్లింపులో తీవ్ర జాప్యం చేయడం ద్వారా గ్రామీణ కుటుంబాలను ఆర్థికంగా నలిపేస్తోందని వారు మండిపడ్డారు. గ్రామీణ కూలీలకు తక్షణమే ఏడాదికి 100 రోజుల పని హక్కు కల్పించి సకాలంలో పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులపై పంచాయతీలకు పూర్తి అధికారాలు ఇవ్వాలని, కాంట్రాక్టర్ల రహిత ఉపాధి హామీ పథకం అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేసి, గ్రామీణ కూలీల హక్కులను కాపాడుతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్యాక్స్ చైర్మన్ వామన్ రావు, అస్రార్ ఖురేషి, జగదీష్, రవి చందర్, గడ్డం శ్రీను, చక్రమ్, హరీష్, సోహెల్, సురేందర్, గట్టయ్య, హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారం గ్రామంలో వెలుగులు..!

## -వీధి దీపాలను ప్రారంభించిన సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్య

మహముత్తారం, జనవరి 24, ప్రభాతవార్త



మండలంలోని సింగారం గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని సింగారం సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్య అన్నారు. గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన వీధి దీపాలను వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామంలోని చీకట్లను తొలగించి, రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధాన వీధుల్లో ఈ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతామని పేర్కొన్నారు. సర్పంచ్ చొరవతో గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. వార్డు సభ్యులు కోట రాజసమ్మయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తొలుత విచ్చేసిన డిపీఓకు పలిమెలలో ఘన సన్మానం

## -గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం..

## -ఘనంగా సన్మానించిన సర్పంచ్, గ్రామస్థులు

పలిమెల, జనవరి 24, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలానికి మొట్టమొదటి సారిగా విచ్చేసిన జిల్లా పంచాయతీ అధికారికి పలిమెల గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మండలానికి తొలిసారి రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామ అభివృద్ధికి సంబంధించి అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో పలిమెల సర్పంచ్ పుష్పగుచ్ఛం మరియు శాలువాతో జిల్లా పంచాయతీ అధికారిని సత్కరించి, మండల ప్రజల తరఫున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, పలిమెల మండలంలో మౌలిక వసతులు, పారిశుద్ధం, త్రాగునీటి సమస్యలు, గ్రామాభివృద్ధి పనులకు జిల్లా పంచాయతీ అధికారుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. మండల స్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారుల మార్గదర్శకత్వం గ్రామాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ, గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రజాప్రతినిధులు–అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పలిమెల మండలంలోని అభివృద్ధి పనులను సమీక్షి ంచి, అవసరమైన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి చల్ల ప్రకాష్, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీధర్, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొనారు.



# మేడారం భక్తులకు మహదేవపూర్ పోలీసుల భరోసా

## -దారి చూపేందుకు ప్రత్యేక ఫ్లెక్సీల ఏర్పాటు

మహదేవపూర్, జనవరి 24, ప్రభాతవార్త



ఆసియాలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క–సారలమ్మ మహ జాతరకు వెళ్లే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మహదేవపూర్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జాతరకు వచ్చే భక్తులకు సాదర స్వాగతం పలుకుతూ, వారి ప్రయాణం సుఖమయం చేసేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రధాన రహదారుల వెంబడి దిశానిర్దేశక ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. వేల సంఖ్యలో వచ్చే భక్తులు తప్పుదారి పట్టకుండా, మేడారానికి వెళ్లే సులువైన మార్గాలను వివరిస్తూ కీలక కూడళ్లలో మ్యాప్‌లతో కూడిన ఫ్లెక్సీలను అమర్చారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, అతి వేగంతో ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని సూచిస్తూ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్లు, కంట్రోల్ రూమ్ వివరాలను ఫ్లెక్సీలలో పొందుపరిచారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు పోలీసులు ఆత్మీయ స్వాగతం పలుకుతూ. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈసందర్భంగా మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ మాట్లాడుతూ.. 'భక్తుల సౌకర్యమే మా ప్రథమ కర్తవ్యం అని, అడవి మార్గాల్లో ప్రయాణించేటప్పుడు భక్తులు తికమక పడకుండా ఈ సూచిక బోర్డులు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ప్రయాణీకులు అప్రమత్తంగా ఉండి, పోలీసుల సూచనలు పాటించి అమ్మవార్ల దర్శనం చేసుకోవాలని' విజ్ఞప్తి చేశారు.

# ఎడపల్లి ఎస్సీ కాలనీలో నీటి కష్టాలు

## -నూతన బోరు, డ్రైనేజీ నిర్మించాలని విజ్ఞప్తి

## -ఎంపీడీఓకు వార్డు సభ్యురాలు విజ్ఞప్తి

మహదేవపూర్, జనవరి 24, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం ఎడపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో తీవ్ర నీటి కొరత ఉందని తక్షణమే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎడపల్లి గ్రామ మూడవ వార్డు సభ్యురాలు కుమ్మరి దుర్గ భవాని,మహదేవపూర్ ఎంపీడీఓకు వినతి పత్రం సమర్పించారు. దాంతోపాటు గత కొన్ని సంవత్సరాలుగా నాళీ లేకపోవడం వల్ల వార్డ్‌లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నూతనంగా నాలిని నిర్మించాలని ఈ సందర్భంగా ఎంపీడీవోను కోరారు. కాలనీలో ఒకే బోరు ఉండటం వల్ల 3 నుంచి నాలుగు వాడలకు బోరు నుండి వాటర్ వచ్చే పరిస్థితి ఉండడంతో తద్వారా సకాలంలో కాలనీ వాసులకు నీరు అందడంలేదని దీనిద్వారా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే నూతనంగా బోరు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు.

# విజ్డమ్ పాఠశాలలో బాలికా దినోత్సవం




**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**

పట్టణంలోని విజ్డమ్ పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని పాఠశాల డైరెక్టర్ సయ్యద్ జావిద్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడుచు ఆడపిల్లలు దయిర్యంగా సమస్యలను ఎదిరించే స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. ప్రతీరోజు అనునిత్యం ఏదో ఒక మూల ఆడపిల్లల పైన లైంగిక దాడులు జరుగడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఆడపిల్లలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎవరి మీద ఎలాంటి అనుమానం కలిగినా వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 మరియు పోలీస్ 100 టోల్ ఫ్రీ నంబర్స్ కి సమాచారం అందించి రక్షణ పొందాలని తెలియజేశారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుచు ఆడపిల్లలు రక్షణ చట్టాల పైన అవగాహన కలిగి ఉండి రక్షణ పొందాలని తెలిపారు. ప్రతిభ సంస్థ ప్రతినిధి బోయిని వెంకటస్వామి మాట్లాడుచు ఆడపిల్లలు సెల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించాలని. చదువు పైన శ్రద్ధ ఉంచి అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించాలని తెలిపినారు. అనంతరం బాలికలచే ఆడపిల్లలను బతికిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం, ఆడపిల్లల పైన లైంగిక దాడులను అరికడదాం, వ్యతిరేకిద్దాం, బాల్య వివాహాలు వద్దే వద్దు బాలికలకు చదువే ముద్దు అని నినాదాలు ఇప్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ ఇంచార్జి నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ఇంచార్జి భద్రయ్య, ఉపాధ్యాయిని లు ఫర్జనా, రమ్య, అనూప మరియు పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

# మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను వెంటనే తెరిపించాలి

**నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త**



మూతపడిన ప్రభుత్వ పాఠశాలల కథనం వివిధ పత్రికల్లో ప్రచురితం కావడంతో స్పందించిన వివిధ సంఘాల నాయకులు మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను వెంటనే బనగాడ లోకి తీసుకురావాలని కోరుతూ జిల్లా కలెక్టర్ తోపాటు జిల్లా విద్యాశాఖ అధికారికి నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్ట్ ఆఫీస్ ద్వారా రిజిస్టర్ పోస్టుతో వినతి పత్రాన్ని శనివారం పంపించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సౌకర్యాలు ఉన్నప్పటికీ అదేవిధంగా అనుభవం అంకితభావం అర్హత గల ఉపాధ్యాయుల చే విద్యా బోధనలు జరుగుతున్నప్పటికీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపడం బాధాకరమన్నారు. మండలంలోని గోవిందా పూర్ శివారు శంషాబాద్ గ్రామానికి చెందిన కొంతమంది విద్యార్థులు కాలినడకన నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్నటువంటి కన్నరావుపేట గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని వీరు ప్రతిదినం కాలినడకన సుదూరం ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి చదువుకోవడం పట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మూతపడిన శంషాబాద్ ప్రభుత్వ పాఠశాలను వెంటనే తెరిపించి మనుగడ లోకి తీసుకురావాలని ఆయన కోరారు. గ్రామస్తులు సైతం తమ పిల్లల్ని ప్రవేటు పాఠశాలలకు పంపించకుండా తమ గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖ జిల్లా విద్యాధికారి స్పందించి వెంటనే మూతపడిన ప్రభుత్వ పాఠశాలను తెరిపించి మునగడలోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు పరికిరత్నం జితేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వర్గ సామాజిక పోరాటాలే ప్రత్యామ్నాయం



**దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త**



వినాశనకర విధానాలకు వ్యతిరేకంగా వర్గ సామాజిక జమిలి పోరాటాలే ప్రత్యామ్నాయమని ఆ దిశలో ఉద్యమాలను నిర్మించాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంసిపిఐయు రాష్ట్రస్థాయి సైద్ధాంతిక రాజకీయ శిక్షణా తరగతులకు ముగింపులో భాగంగా వర్గాలు వర్గ పోరాటాలు సామాజిక న్యాయం అనే అంశంపై పార్టీ జిల్లా కార్యదర్శి ప్రసంగిస్తూ సమాజ చరిత్ర అంతా వర్గ పోరాటాల చరిత్ర అని పార్టీ కార్యకర్తలు వర్గ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని పెట్టుబడిదారీ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక కూలి వర్గాలను కూడగట్టి వర్గ పోరాటాలను ఉధృతం చేయాలని కోరారు. కార్పొరేట్ శక్తులు పెట్టుబడుదారులు దోపిడిని విస్తృతం చేసి సంపదను పెంచుకుంటున్నారని వారికి అనుకూలంగా పాలకులు చట్టాలను మారుస్తున్నారని ఈ క్రమంలో ఆర్థిక అంతరాలు పెరిగిపోయి ఎంత శ్రమించినా కనీస అవసరాలు తీరలేని పరిస్థితికి దారితీస్తుందని ఇలాంటి పరిస్థితుల్లో మార్క్సిజం చెప్పినట్లు దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గ నాయకత్వంలో శ్రామికులు ఐక్యం కాక తప్పదని అందుకు పార్టీ నాయకత్వం కార్యకర్తలు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కోరారు. కులం మతం ప్రాంతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజలందరికీ చెందాల్సిన సంపదను దోపిడీ చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరంతర కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. వర్గ సామాజిక ఐక్యతను పెంపొందిస్తూ వర్గ పోరాటాలను జయప్రదం కోరారు. ఈ శిక్షణ తరగతులకు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగాల రాగసుధ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పార్టీ కార్యక్రమం నిబంధనవళి భవిష్యత్తు కర్తవ్యాలను వివరించారు. ఈ శిక్షణ తరగతులకు వివిధ జిల్లాల నాయకత్వంతో పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్ కుంభం సుకన్య, ఎన్ రెడ్డి హంసారెడ్డి, మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, గుండెబోయిన చంద్రయ్య, తుడుం అనిల్ కుమార్, నర్ర ప్రతాప్, కర్ర రాజిరెడ్డి, నీల రవీందర్, జబ్బర్‌నాయక్, కంచ వెంకన్న, కనకం సంధ్య, గడ్డం నాగార్జున, మాస్ సావిత్రి, కర్ర దానయ్య, మాలోత్ సాగర్, సుంచు జగదీశ్వర్, ముక్కెర రామస్వామి, వివిధ జిల్లాల కార్యదర్శులు డివిజన్ మండల కార్యదర్శి మహమ్మద్, రజాసాహెబ్ సింగతి, మల్లికార్జున్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త**



మండలంలోని మేడపల్లి జడ్.పి.హెచ్.ఎస్‌లో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేసి ఆకట్టుకున్నారు. పాఠశాల పర్యవేక్షణ అధికారులు ఆర్జెడిగా గీతం సాయి డిఈఓగా అభిరామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా హర్షిత వ్యవహరించారు. విద్యార్థుల విద్యా బోధనను గమనించడానికి జడ్జిలుగా పి కైలాసం, యుపిఎస్ కొండాపూర్ అనురాధ, డి కృష్ణమూర్తి గారు లీతిపర్యవేక్షించినారు గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం శ్రీ ఏ కృష్ణమూర్తి హెచ్ఎం అధ్యక్షతన నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ రాణి పాల్గొన్నారు. ఉపాధ్యాయ వృత్తి చాలా కష్టమైనదని నిరంతరం విద్యార్థుల శ్రేయస్సు కొరకు ఆలోచించాలని, పాఠశాల నిర్వహణ లోని సమస్యలను అర్థం చేసుకున్నామన్నారు. అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులు తిరుపతి, రాజేష్ ,వెంకన్న, సమీర్ లకు బహుమతులు అందజేశారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన ముఖ్య నాయకులు



**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**

మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కీలక నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలోబిఆర్ఎస్ లో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో,లక్కమారి రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర మల్లారెడ్డి,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి,గ్రామ పెద్దలు కడుదూరి కోంరయ్య,ఎర్ర అబ్బిరెడ్డి పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న, మండల పార్టీ ఎలక్షన్ కన్వీనర్ జక్క అశోక్,మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్,సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి,కడారి సాయిలు,గ్రామ పార్టీ అధ్యక్షుడు నార్లాపురం ఐలయ్య, ఉపాధ్యక్షుడు పల్లకొండ తిరుపతి, మండల యూత్ ఉపాధ్యక్షుడు మరాటి రాజు,మల్లాడి వీరారెడ్డి,మంగళగిరి సదయ్య,కడుదూరి రాజు,ఎర్ర రాజన్న,సిద్దెన రమేష్,గ్రామ యూత్ అధ్యక్షుడు మురహరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవాలి

**నెక్కొండ, జనవరి 24, ప్రభాతవార్త**



ఆరోగ్యకరమైన పశుసంపదను పెంపొందించుకోవడం ద్వారా అధిక లాభాలను సంపాదించవచ్చునని సర్పంచ్ బండారిపెళ్ళి వినయకుమారి శ్రీనివాసరావు, పశువైద్యాధికారి డా.మమత అన్నారు. శుక్రవారం సాయిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కవ్వమాడిన ఇంట్లో కరువుండదని ప్రతీ ఇంట్లో పాడి పశువులు ఉండాలని,కేవలం ఆడ దూడలు పుట్టే విధంగా సెమెన్ అందుబాటులో ఉందని రైతులు సద్వినియోగించుకోవాలని, దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చున్నారు. ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఆవులలో ఎదకాలం 24 గంటలు ఉంటుందని, గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది. కావున రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలని, అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆవులు గేదెలను పరీక్షించి అవసరమైనా మందులను రైతులకు ఉచితంగా అందించారు. ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ కె రఘువీర్,పశుమిత్రులు కె శారదా, బి చిన్ని, బి సునీత, గోపాలమిత్రలు పి వెంకటేశ్వర్లు, రాజు సమ్మయ్య గ్రామ పాడిరైతులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

**దుగ్గొండి, జనవరి 24, ప్రభాతవార్త**



నారాయణతండాలో ఏడు మహిళా యస్ టి డిపాల్ట్ సంఘాలకు ఆర్థిక అక్షరాస్యత పై ట్రైనింగ్‌లో భాగంగా గ్రామ సర్పంచ్, అజ్మీర నిర్మల్, వంశీనాయక్, మహిళా సంఘాల ట్రైనింగ్లో పాల్గొన్నారు. మహిళా సంఘాల్లో వారికి ఉన్న ఇబ్బందులు రావడానికి కారణాలు, ఎందుకు నెల నెల చెల్లించటం లేదు, ప్రైవేట్ సంస్థలకు ఎందుకు వెళ్తున్నారని, అలాంటి కారణాలను తెలుసుకొని వారు ఇబ్బందులకు తర్చాడానికి నేను ముందుకు వచ్చి బ్యాంకు లోను ఎంత బాకాయి ఎంత అమోంట్ ఉన్న నెను తిరిగి చెల్లిస్తాను అది నా వంతు బాధ్యత కానీ ఇప్పటినుండి మీరు సంఘాలను రెగ్యులర్ గా నడిపించుకోవాలన్నారు. అంటే ఎంత అమోంట్ అవసరం ఎంత ఉంటే అంత నేను చెల్లిస్తానని, అది నా బాధ్యత అని సర్పంచ్ అజ్మీర నిర్మల వంశీనాయక్ తెలిపారు. దీనికి మహిళలందరూ ఆనందించి అన్ని లెక్కలు చేసుకొని తిరిగి నడుపుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ సర్పంచ్ అజ్మీర నిర్మల్ వంశీ నాయక్, సిసి పోగాకు సుజాత, వివోఏ తిమ్మంపెట వివో ఎ రజిత, నారాయణ తండా వివో ఎ కవిత పాల్గొన్నారు.

# మేడారం జాతరకు విస్తృత ఏర్పాట్లు

**50 కోట్లతో స్నాన ఘట్టాలు**

**348 బ్యాటరీ ఆఫ్ టాప్స్**

**అటవీ సంరక్షణకు చర్యలు**

**నిరంతర విద్యుత్‌కు 196 ట్రాన్స్‌ఫార్మర్లు**

**67 కిలోమీటర్ల విద్యుత్ లైన్ ఏర్పాటు**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త



మేడారం మహా జాతర ప్రారంభానికి మరో మూడు రోజులే మిగిలి ఉండటంతో, జాతరకు హాజరయ్యే దాదాపు కోటిన్నర మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ నెల 28న ప్రారంభం కానున్న జాతర సందర్భంగా జంపన్న వాగులో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు నీటిపారుదల శాఖ గత జాతరల కంటే అదనపు చర్యలు చేపట్టింది. రెడ్డిగూడెం నుంచి జంపన్న వాగు మీదుగా చిలకలగుట్ట వరకు నీటి మట్టం నిరంతరంగా ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. జంపన్న వాగులోని 29 ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్ పూడిక తీయడంతో పాటు, స్నాన ఘట్టాల వద్ద ఉన్న బ్యాటరీ ఆఫ్ టాప్స్ లను పునరుద్ధరించింది. ఇన్‌ఫిల్ట్రేషన్ వెల్స్‌లో సబ్‌మర్సిబుల్ పంపులు ఏర్పాటు చేసి పైప్‌లైన్ల ద్వారా నిరంతర నీటి సరఫరా అందించేలా చర్యలు చేపట్టింది. నీటిపారుదల శాఖ ద్వారా సుమారు రూ.50 కోట్ల నిధులతో ఏర్పాట్లు చేశారు. జంపన్న వాగు పొడవునా 348 బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్, 119 డ్రెస్సింగ్ రూములు ఏర్పాటు చేశారు. నీటి మట్టం సమానంగా ఉండేలా 9 క్రాస్ బండ్లు నిర్మించారు. జంపన్న ఘాట్‌లపై మెట్ల మరమ్మతులు పూర్తి చేయడంతో పాటు, నీరు కలుషితం కాకుండా నిరంతర క్లోరినేషన్ చేపడుతున్నారు.

**అటవీ సంరక్షణకు ప్రత్యేక చర్యలు.**

తాడ్వాయి మండలంలోని దట్టమైన అడవుల్లో జరిగే మేడారం జాతర నేపథ్యంలో అటవీ, పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. అటవీ సంపద ధ్వంసం కాకుండా అగ్నిప్రమాదాల నివారణ, అడవుల గుండా వాహనాల వేగ నియంత్రణ వంటి చర్యలు అమలు చేస్తున్నారు. ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పార్కింగ్ సదుపాయాలు కూడా కల్పించారు.

**నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు.**

మేడారం జాతరలో కీలకమైన విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం 911 విద్యుత్ స్థంభాలు, 196 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి, నిర్వహణకు 350 మంది అదనపు సిబ్బందిని నియమించారు. 43 పార్కింగ్ ప్రాంతాలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. ఇప్పటికే జాతర ప్రాంతంలోని 11 కేవీ, 33 కేవీ సబ్‌స్టేషన్లను సిద్ధం చేశారు. భక్తుల భద్రత దృష్ట్యా 11 కేవీ, 33 కేవీ లైన్లు జంపన్న వాగును దాటే ప్రాంతాల్లో ఆరు గస్తీ టవర్లు ఏర్పాటు చేశారు. 50 ప్రాంతాల్లో ఎమర్జెన్సీ బృందాలను నియమించడంతో పాటు, తాడ్వాయి–పస్రా మార్గంలో ప్రత్యేక పెట్రోలింగ్ టీమ్‌లను ఏర్పాటు చేశారు.

## ములుగు వార్త

## 6 కోట్లతో 565 ఇందిరా మహిళా శక్తి స్టాల్స్

**మంత్రి సీతక్క చొరవతో**

**స్వయం సహాయక సంఘాల మహిళలకు లబ్ధి**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.



మహిళాభ్యున్నతికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నది. ప్రతి సందర్భాన్ని మహిళల ఆర్థిక చేకూర్పుకు అవకాశంగా మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పించారు. మేడారం మహాజాతరకు వచ్చే భక్తులకు అవసరమైన నిత్యావసర వస్తువులు, ఆహార పదార్థాలు విక్రయించుటకు ఇందిరా మహిళా శక్తి ద్వారా 6 కోట్ల వ్యయంతో 565 దుకాణాలను ప్రభుత్వం రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 37 లొకేషన్లలో 27 రకాల వ్యాపారాలను మహిళలు నిర్వహించనున్నారు. అందులో మేడారం చుట్టుపక్కల ప్రాంతాల్లో 464 యూనిట్స్, మేడారం రాక పోకలు జరిగే మార్గంలో 63 యూనిట్స్ ఏర్పాటు చేశారు. మిగిలిన యూనిట్స్ ఇతర చోట్ల నెలకొల్పారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద సెర్ఫ్ బ్యాంకు లింకేజ్ 341.30 లక్షలతో 315 యూనిట్స్, సేర్ఫ్ సిఐఎఫ్ నిధులు 86.50 కోట్లతో 80 యూనిట్స్, స్త్రీనిధి 92 లక్షలతో 90 యూనిట్స్, మండల సమాఖ్య సిఐఎఫ్ 64 లక్షలతో 60 యూనిట్స్ గ్రామ సమాఖ్య నిధులు 19.50 లక్షలతో 20 యూనిట్స్ ను ప్రభుత్వం మంజూరు చేసింది. మంత్రి సీతక్క చొరవతో మేడారం జాతర సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ద్వారా ఈ ప్రాంత సంఘాల మహిళలు లబ్ది పొందనున్నారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా ఇప్ప పువ్వు లడ్డులు, మిల్లెట్ లడ్డులు, రాగి లడ్డులు, పల్లీ లడ్డులు విక్రయ స్టాల్స్, ఇప్ప నూనె, కోల్డ్ ప్రెస్ ఆయిల్, కారం, పసుపు, మసాలా యూనిట్స్, రాగి జావటిఫిన్, రొట్టెల యూనిట్, మిల్లెట్ షేక్, స్వీట్ కార్న్, పాప్ కార్న్, టీ స్టాల్స్, స్నాక్స్ స్టాల్స్, తెలంగాణ పిండి వంటలు, పచ్చళ్ళు, పూజా సామాగ్రీ విక్రయ స్టాల్స్ తో పాటుబేకరీ, బ్యాంబు చికెన్, చికెన్, క్లాత్ రెడీ మేడ్ డ్రెస్సెస్, గాజులు, బెల్లం, కొబ్బరికాయలు, పూలు, భోజన, అల్పాహార, కిరాణా జనరల్ స్టోర్, కూల్ డ్రింక్స్, పాలు, ఫాస్ట్ ఫుడ్, మొబైల్ ఫిష్, కర్రీ అవుట్ లెట్, కోళ్ల విక్రయ అవుట్ లెట్, కోడి గుడ్ల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ ద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికముగా అభివృద్ధి చెందనున్నాయి. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి పథకం అండగా నిలుస్తుంది.

## వీధి దీపాలు చౌరస్తాలో ఉన్న ఫైడ్ లైట్ ల వెలుగులు లేకపోతే ప్రమాదాలే

గోవిందరావుపేట ప్రభాతవార్త




పసర చౌరస్తా 163 వ జాతీయ రహదారి కూడలిలో ఫ్లేడ్ దీపాలు ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్న వెళ్లగాకపోవడంవలన ప్రమాదాల సంఘటనలకు దారితీస్తున్నాయి. అలాగే అటవీ శాఖ కార్యాలయం సమీపంలో ఉన్న, రెండు విద్యుత్ స్తంభాలకు ఏర్పాటుచేసిన వీధి దీపాలు గత సంవత్సరం నుంచి రాత్రి సమయంలో వెలుగులు కరువాయాయి. మేడారం జాతరకు వచ్చే వేలల్లో వాహనాలు రాత్రి సమయంలో హనుమకొండ నుంచి ఏటూరునాగారం వెళ్లే వాహనాలు ఎదురు ఎదురు అవ్వడంతో, ఒకేసారి వాహనాలు ఆగిపోవడంతో, మేడారం రహదారి నుండి పసర హై స్కూల్ వరకు వాహనాలు నిలిచిపోతూ, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే పసర చౌరస్తా నుంచి,పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు వాహనాలు క్యూలైన్ల విధంగా క్యూ కడుతున్నాయి. గత 15 రోజుల నుంచి, ప్రతిరోజు వాహనాలు ప్రమాదాలకు గురవుతున్న అవుతున్న జాతీయ రహదారి అధికారులు,ఆర్ అండ్ బి.అధికారులు ఈ రహదారి వెంట మేడారానికి వెళ్తూనే ఉంటారు. గత మూడు సంవత్సరాల నుంచి 163 వ జాతీయ రహదారి గురించి సంబంధిత అధికారులకు చరవాణి ద్వారా సమాచారం పంపించిన నేటి వరకు పసర చౌరస్తాలో ఉన్న ఫ్లైడ్ దీపాలు వెరిగేలా చూడాలని సూచించిన ఇంతవరకు నమ్మకు నిరత్తినట్టుగా వివరిస్తున్నారు. చూస్తూనే ఉంటారు కానీ, అటవీ శాఖ కార్యాలయం వద్ద ఉన్న స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు చేయడం లేదు. చేసినట్లయితే పసర చౌరస్తాలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ నియంత్రణలోనే ఉంటుందని, జాతీయ రహదారి అధికారులు ఇకనైనా అధికారులు నూతన పాలకవర్గం వెంటనే విద్యుత్ స్తంభాలకు వీధి దీపాలు ఏర్పాటు, చేయాలని ప్రమాదాలు జరగకుండా ఉంటాయని గ్రామ ప్రజలు అంటున్నారు.

## భక్తులకు తప్పిన పెను ప్రమాదం

గోవిందరావుపేట ప్రభాతవార్త



పసర గ్రామ సమీపాన 163 వ జాతీయ రహదారి మీద ఉన్న గుండ్ల వాగు బ్రిడ్జి నందు శనివారం నాడు సుమారు సాయంత్రం నాలుగు గంటల సమయాన బ్రిడ్జీ వద్ద రెండు కార్లు ఢీకొన్నాయి. హైదరాబాద్ నుండి మేడారం జాతరకు వెళ్తున్న భక్తులు బ్రిడ్జి వద్ద ఒక్కసారిగా ఒక కారును మరో కారు ఢీ ఢీకొనగా అదృష్టవశాత్తు చిన్న చిన్న గాయాలతో భక్తులు బయటపడ్డారు. పెను ప్రమాదం జరగకపోవడంతో కారులో ఉన్న కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అదే సమయాన మేడారం వైపుగా వెళ్తున్న మంత్రి సీతక్క ప్రమాద స్థలాన్ని గమనించి, సంఘటనా స్థలం వద్ద కాన్వాయ్ ఆపి క్షతగాత్రులను పరామర్శించి, వారిని సురక్షి తంగా వారి స్వస్థలాలకు వెళ్ళే ఏర్పాటు చేయమని మంత్రి ఆదేశాలు పోలీసులకు సూచించారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి

ప్రభాతవార్త ఏటూరునాగారం జనవరి 24:



విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. బాధితురాలు ఆకులవారి ఘనపురం గ్రామానికి చెందిన చిలుకూరి ఉమామహేశ్వరి తెలిపిన వివరాల ప్రకారంఏటూరునాగారం నుండి తుపాకులగూడెం వెళ్లే ప్రధాన రహదారిలో, రోయ్యూర్ గ్రామ సమీపంలో ఈ ఘటన జరిగింద ని, పొలాల వద్ద నిరక్ష ్యంగా వదిలివేసిన విద్యుత్ తీగల కారణంగా సుమారు లక్ష రూపాయల విలువగల సూడి పాడి గెదా మృతి చెందిందని ఆమె ఆరోపించారు. పాడి గేదె మృతితో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తగిన న్యాయం చేయాలని ఆమె కోరారు.

## కుటుంబ సమేతంగా వనదేవతలను దర్శించుకున్న సిపి

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ కుటుంబ సభ్యులతో శనివారం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని మొక్కులను చెల్లించుకున్నారు.



అనంతరం ఆలయ పూజారులు సీపీ దంపతులకు సత్కరించి అమ్మవార్ల పసుపు, కుంకుమలు, ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ములుగు జిల్లా



ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ తో పాటు ఇతర పోలీస్ అధికారులతో జాతర బందోబస్త్ ఏర్పాట్లపై ముచ్చటించారు.

## 50 మంది విద్యార్థులకు షూస్, టై బెల్టుల పంపిణీ

చిట్యాల,, జనవరి 24 ప్రభాతవార్త:



మండలంలోని కాల్వపల్లి లోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు సర్పంచ్ పులి అంజిరెడ్డి 50 మంది విద్యార్థులకు షూస్ టై బెల్టుల ను శనివారం పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు సృజన అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ అంజిరెడ్డి హాజరై మాట్లాడారు . విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్ణయించబడుతుందని, విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉపాధ్యాయుల కృషి చేయాలని అన్నారు. విధుల పట్ల నిరక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపసర్పంచ్ మేకల తిరుపతి, వార్డు సభ్యులు లలిత, ఐలయ్య, మధురయ్య, మొగిలి, నరేష్, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మినీ మేడారం జాతర లో ప్లాస్టిక్ నిషేధం

మొగుళ్లపల్లి, జనవరి 24, ప్రభాత వార్త:



మండలం లోని మొగుళ్లపల్లి ములకలపల్లి గ్రామల మధ్య జరిగే మినీ మేడారం జాతరలో ప్లాస్టిక్ వాడకండి పూర్తిగా నిషేధిస్తున్నట్లు జాతర మొగుళ్లపల్లి కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్న రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగారావు, నీల రాజు, భద్రయ్యలు తెలిపారు. శనివారం జాతర జరిగే ఆవరణలో కమిటీ సభ్యులతో ఎస్సై అశోక్ సమావేశమయ్యారు. జాతర జరిగే సమయంలో భక్తులకు ఎలాంటి ప్రమాద సంఘటనలు చోటు చేసుకోకుండా సౌకర్యాలు ఏర్పాట్లపై సమీక్షించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ సభ్యులతో చర్చించారు. వాహనాలను నిలిపివేసే ప్రదేశాలను గుర్తించి అందుకు తగిన ఏర్పాట్లు చర్యలు చేపట్టారు. ఇతర సౌకర్యాలపై కమిటీ సభ్యులతో చర్చించి సౌకర్యాలు ఏర్పాట్లును సమీక్షించారు.

## మంత్రి తుమ్మలకు నాయకుల ఘన సన్మానం

చిట్యాల, జనవరి 24 ప్రభాతవార్త:

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు కాంగ్రెస్ మండల నాయకులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిట్యాల మండల కేంద్రం మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్లారు. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మంత్రి కాన్వాయ్ ని ఆపి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కార్యదర్శి చిలుకల రాజ కొమురయ్య, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, యూత్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్, మాజీ ఎంపీటీసీ కటుకూరి పద్మ నరేందర్, పర్లపల్లి కుమార్, చిలుముల రాజమౌళి, బుర్ర లక్ష్మణ్ గౌడ్, కిష్టయ్య, చిలుకల సదానందం, అల్లం రాజు, ఆకుల ఆదిరెడ్డి, శనిగరపు మొగిలి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మణచార్యులు

భూపాలపల్లి రూరల్, జనవరి 24, ప్రభాతవార్త



భూపాలపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా మండల కమిటీలు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి.. భూపాలపల్లి విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షుడిగా ముప్పిడోజు లక్ష్మణాచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కారంపూడి కృష్ణమూర్తి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఎన్నికైన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితులకు ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.. లక్ష్మణ చార్యులు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి జిల్లా మండల విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘ సభ్యులకు వారి సంక్షేమానికి కట్టుబడుతూ ఉంటానని వారికి కృతజ్ఞతలు తెలిపారు..

## మైసూర్ బేకరీ బ్రెడ్ లో ఫంగస్‌బేకరీ ఎదుట ఆందోళన చేసిన బాధితుడు

రేగొండ జనవరి 24 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని మైసూర్ బేకరీ లో ఓ బాధితుడు కొనుగోలు చేసిన బ్రెడ్ లో ఫంగస్ వచ్చింది. మండలంలోని రాయపల్లి గ్రామానికి చెందిన దాట్ల రమేష్ మైసూర్ బేకరీలో శుక్రవారం సాయంత్రం తన కూతురు కోసం బ్రెడ్ కొనుగోలు చేసినట్లు తెలిపాడు. శనివారం ఉదయం తన కూతురుకు పాలలో బ్రెడ్ వేసి తినిపించేందుకు ప్రయత్నించగా ఫంగస్ కనిపించినట్లు తెలిపాడు. దీంతో బ్రెడ్ పట్టుకొని బేకరీ కి వచ్చి ఇదేంటని నిరక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు. అది పక్కన పడేసి ఇంకో బ్రెడ్ తీసుకొని వెళ్ళమని బేకరీ లో పనిచేసే వ్యక్తి నిరక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని అన్నారు. ఫంగస్ బ్రెడ్ ను అమ్ముతున్న మైసూర్ బేకరీ యజమాన్యంపై చర్యలు తీసుకొని, బేకరిని సీజ్ చేయాలని బాధితుడు రమేష్ అధికారులను కోరుతున్నాడు. ఏది ఏమైనాప్పటికీ మైసూర్ బేకరీ పై సంబంధిత అధికారులు తనిఖీ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మార్బుల్స్ రాళ్లు మీద పడి ఇద్దరు యువకుల మృతి

గార్ల, జనవరి24, ప్రభాతవార్త:

గృహంలో నేలపై పరిచేందుకు తీసుకొచ్చిన మార్బుల్స్ రాళ్లను ఇంటి వద్ద వాహనం నుండి దించుతూ ప్రమాదవశాత్తు రాళ్ల మధ్యలో ఇరుక్కొని ఇద్దరు యువకులు మృతిచెందిన విషాదకర సంఘటన శుక్రవారం రాత్రి గార్ల మండలం బంగ్లాతండాలో చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహానికి మార్బుల్స్ ఖమ్మం నుండి తీసుకొచ్చి ఇంటి వద్ద బొలెరో వాహనం నుండి దించుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు రాళ్లు మీద పడి బోడ తరుణ్(25)యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం నెమలిపురి గ్రామానికి చెందిన గుగులోతు అవినాష్(27)తీవ్రంగా గాయపడగా స్థానికులు 108వాహనంలో ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారన్నారు. ఈ ఘటనతో రెండు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవగా రెండు గ్రామాల్లో విషాదచాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలానికి గార్ల,బయ్యారం సిఐ రవీందర్, ఎస్సై సాయికుమార్‌లు చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## మేడారం జాతరకు ఈనెల 25 నుండి బస్ సర్వీసులు



భూపాలపల్లి, జనవరి 24, ప్రభాతవార్త

మేడారం మహా జాతరకు వెళ్లే భక్తుల కోసం భూపాలపల్లి డిపో పరిధిలో నాలుగు క్యాంపులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ ఇందు తెలిపారు. ములుగు జిల్లా మేడారం జాతరను పురస్కరించుకొని ఈ నెల 25 నుండి 31వ తారీఖు వరకు బస్ సర్వీసులను నడిపిస్తున్నట్లు తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని భూపాలపల్లి బస్‌స్టేషన్ నుండి, కాళేశ్వరం వెళ్లే మార్గంలో కాటారంలో గల బస్ స్టేషన్ ల్యాండ్ నుండి, కాళేశ్వరం బస్ స్టేషన్ నుండి, అలాగే మహారాష్ట్రలోని సిరోంచా బస్‌స్టేషన్ పక్కన గల పార్కింగ్ ప్రదేశం నుండి మేడారం అమ్మవారి గద్దెల వరకు 80 ప్రత్యేక బస్‌లు నడుపుతున్నట్లు తెలిపారు. భూపాలపల్లి క్యాంపు నుండి ఈనెల 25 నుండి 31 తేదీ వరకు, కాళేశ్వరం, కాటారం, సిరోంచ క్యాంపుల నుండి ఈనెల 26 నుండి 31 వరకు ప్రత్యేక బస్సులు నడిపిస్తామని తెలిపారు. భూపాలపల్లి నుండి మేడారం వరకు పెద్దలకు రూ. 230, పిల్లలకు రూ. 140, కాటారం నుండి మేడారం వరకు పెద్దలకు రూ. 290, పిల్లలకు రూ. 180, కాళేశ్వరం నుండి మేడారం వరకు పెద్దలకు రూ. 360, పిల్లలకు రూ. 210, సిరోంచా నుండి మేడారం వరకు పెద్దలకు రూ. 400, పిల్లలకు రూ. 230 టికెట్ ఉంటుందన్నారు. ఈ ప్రత్యేక బస్సులో మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని, ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రయాణికులు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని డిపో మేనేజర్ ఇందు సూచించారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో కార్మిక నేత గడిపే

### మద్దతు ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్

భూపాలపల్లి, జనవరి24, ప్రభాతవార్త



త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల బరిలో ఐఎన్‌టియుసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జీ, భూపాలపల్లి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడిపే చక్రపాణి ఉన్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఆయన అభ్యర్థిత్వంను సమర్థిస్తూ మద్దతుగా నిలుస్తున్నట్లు భూపాలపల్లి ఏరియా సింగరేణి ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవి రావు ప్రకటించారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 28వ వార్డు ఎస్సీ జనరల్‌కు కేటాయించడంతో అదే ప్రాంతంలో నివసిస్తున్న గడిపే చక్రపాణి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. గత కొన్నేళ్ల నుండి ఐఎన్‌టియుసిలో కార్మిక నేతగా కొనసాగుతున్న చక్రపాణికి సింగరేణి కార్మిక కుటుంబాలతో సత్సంబాలు ఉండటంతో పాటు ఐఎన్‌టియుసి నాయకులు మద్దతు ఇస్తున్నారు. ఇప్పటికే భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణ రావును మర్యాద పూర్వకంగా కలిసి తనకు 28వ వార్డు నుండి టికెట్ ఇవ్వాలని కోరటం జరిగింది. ఇందుకు ఎంఎల్ఎ సానుకూలంగా స్పందించటంతో నామినేషన్ వేసేందుకు సిద్దంగా ఉన్నారు. 28వ వార్డు పరిధిలో గల ఓటర్లను ముందస్తుగా కలిసి తాను పోటీ చేస్తున్నట్లు, గెలిపించాలని కోరటం జరిగింది. 28వ వార్డులో గడిపే చక్రపాణికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే గెలవటం ఖాయమని ఐఎన్‌టియుసి, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

### -జిల్లా ఉపాధి అధికారిణి టి.రజిత

మహబూబాబాద్ టౌన్, జనవరి24, ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం నిరంతరం సేవలు అందిస్తుందని జిల్లా ఉపాధి అధికారిణి టి.రజిత శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో వెలువడే ఉద్యోగ అవకాశాల సమాచారం సక్రమంగా నిరుద్యోగులకు చేరవేయడానికి ఎంప్లాయిమెంట్ కార్యాలయం కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి నిరుద్యోగి తప్పనిసరిగా ఎంప్లాయిమెంట్ కార్డును పొంది ఉండాలన్నారు. ప్రస్తుతం ఒకసారి నమోదు చేసుకుంటే జీవితాంతం వర్తించే విధంగా శాశ్వత ఎంప్లాయిమెంట్ కార్డును జారీ చేస్తున్నామని గతంలో మాదిరిగా మూడు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ అవసరం లేదని స్పష్టం చేశారు. నిరుద్యోగులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎంప్లాయిమెంట్.తెలంగాణ.గౌ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9440049013, 9440051452, 9440050951 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## బాలికలు దేశ అభివృద్ధిలో సమాన భాగస్వాములవ్వాలి

**జనవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా లస్కర్ బజార్ లోని బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా వరంగల్ ట్రైన్ ఐపిఎస్ మనీషా నెహ్రా కార్యక్రమంలో పాల్గొని వారిని ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలు దేశ అభివృద్ధిలో సమాన భాగస్వాములని, వారికి విద్య, ఆరోగ్యం, సామాజిక అభివృద్ధిలో సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. బాల్యవివాహాల నివారణ, బాలికలపై జరుగుతున్న వేధింపుల నివేదిక ప్రాధాన్యత, బాలికల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు.బాలికలు ఆత్మవిశ్వాసంతో, స్వయం ఆధారంగా ఎదగాలని, తమ చట్టపరమైన హక్కులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలికలకు



సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కీలక పాత్ర పోషించాలన్నారు. తర్వాత పిల్లలకి కూరపాటి హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ రాధిక మరియు స్కూల్ ప్రిన్సిపల్ ఉమా గార్ల తో కలిసి పిల్లలకి అరటి పండ్లు పంచడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, ఎస్సై సతీష్, స్కూల్ టీచర్స్, స్టూడెంట్స్, మరియు బ్లూ కోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించి, క్షేమంగా గమ్యాన్ని చేరుకోండి

**కాజీపేట్ జనవరి24(ప్రభాతవార్త)**

మడికొండ పరిధిలో ఉన్న అమ్మవారిపేట సమ్మక్క జాతర వద్ద,రోడ్డు ప్రమాద భద్రత భాగంగా 9వ రోజు సజీవంగా రండి కార్యక్రమంలో మతపరమైన ప్రదేశాలలో మడికొండ ఇన్స్పెక్టర్,పి.కిషన్ ఆధ్వర్యంలో ఎస్సై,పి.రాజ్ కుమార్, ఎస్సై,జ.రాజబాబు లు సిబ్బందితో కలిసి అమ్మవారిపేట సమ్మక్క జాతర వద్ద రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.యాత్రికులు, ఆలయ కమిటీ సభ్యులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని వారికి అవ



తున్నప్పుడు,సెల్‌ఫోన్,ఉపయోగించవద్దు.ద్విచక్ర వాహనంపై వెళ్తున్నప్పుడు తప్పనిసరిగా ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్ ధరించండి.కారులో ప్రయాణిస్తున్నప్పుడు సీటు బెల్ట్ ధరించండి.ట్రాఫిక్ సిగ్నల్స్ వేగ పరిమితులను గౌరవించండి.అని వారికి విజ్ఞప్తి చేశారు.

## ఇండ్లలో చోరీలకు పాల్పడే అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

**జనవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఇండ్ల తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కి తరలిస్తున్నట్లు హను మకొండ ఏసిపి నరసింహారావు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలానికి చెందిన గుగులోతు నవీన్ 2023 సంవత్సరం నుండి ఇప్పటి వరకు సుమారు 17 చోరీలకు పాల్పడి ఆ కేసులలో జైలుకెళ్లి వచ్చాడు, మళ్లీ ఈ సంవత్సరం సంక్రాంతి సెలవుల సందర్భంగా హనుమకొండ, మట్వాడ మరియు కుషాయిగూడ హైదరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇండ్లలో 6 చోరీలకు పాల్పడ్డాడు అని అన్నారు. అదే క్రమంలో శుక్రవారం హనుమకొండ కి దొంగతనం చేయాలని ఉద్దేశంతో బస్టాండ్ కి రాగా హనుమకొండ పోలీస్ లు శాఖ చక్రంతో పట్టుకున్నారు అని అన్నారు. అతని వద్దనుండి ఇండ్లలో తాళాలు పగలగొట్టడానికి ఉపయోగించే పట్కార్ స్క్రూ డ్రైవర్లు, ఐరన్ రాడ్లు మరియు 12 గ్రాముల బంగారు ఆభరణాలు 51 వేల నగదును హన్మకొండ పోలీసులు



స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ఊరికి వెళ్లేటప్పుడు విలువైన బంగారు ఆభరణాలు డబ్బులు తమతో తీసుకెళ్లాలని సూచించారు. చాకచక్యంగా దొంగను పట్టుకున్న బ్లూ కోల్ట్ సిబ్బంది హరిప్రసాద్, కుమార్ లను ప్రత్యేకంగా ఏసిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్, ఎస్సై పరశురాం, సతీష్ లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలపై కక్షపూరిత వైఖరిలో కాంగ్రెస్ ప్రభుత్వం

**జనవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:టీఆర్ఎస్ నేతలపై కక్షపూరిత వైఖరిలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 29వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ షాపును ధ్వంసం చేయడం అన్యాయం అక్రమం అని అన్నారు. శనివారం మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ తో కలిసి సదాంత్ షాప్ ను, బాధిత కుటుంబసభ్యులను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సందర్శించారు. తన సానుభూతి, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అన్ని అనుమతులు ఉన్నా ప్రతిపక్ష పార్టీ నేత షాప్ అని కూలగొట్టారు అని అన్నారు. స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ కు ఈ కూల్చివేతలు తెలియదా ? ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సదాంత్ స్వయం ఉపాధి కోసం షాప్ నడుపుతుంటే... కూల్చివేతలు ఎందుకు జరిపారు అని అన్నారు. ఎస్సీ వర్గానికి ఈ ప్రభుత్వం ఎటువంటి రుణాలు ఇవ్వలేదు, సబ్ ప్లాన్ నిధులు లేవు. గురుకులాల్లో పేద పిల్లలు చనిపోతున్నారు. ఇప్పటికే చిరు వ్యాపారుల పొట్ట కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుల జీవనోపాధి పై పగ పట్టి కక్ష సాధిస్తుంది. గ్రేటర్



వరంగల్ 29వ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్ జీవనోపాధి కోసం భద్రకాళి దేవస్థానం ఎదుట ప్రైవేట్ ల్యాండ్ లో నిర్వహిస్తున్న షాపును ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా శనివారం ఉదయం కూలగొట్టారు. గ్రేటర్ వరంగల్ ట్రేడ్ లైసెన్స్, విద్యుత్ బిల్లులు , ప్రైవేట్ స్థల యజమానితో అగ్రిమెంట్ అన్నీ ఉన్నా ప్రభుత్వంపై పోరాడుతున్నాడు అన్న కోపంతో అక్కస్సుతో శనివారం షాపును కూలగొట్టారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, ఉదయం ఐదు గంటలకే షాపును కూల్చారు. లక్షల్లో సామాగ్రి, వస్తువులు ధ్వంసం అయ్యాయి .కుట్టపూరితంగానే ఎటువంటి సమాచారం లేకుండా అన్ని అనుమతులు ఉన్న షాప్ ను కూల్చివేశారు. వెంటనే షాప్ యజమాని బీఆర్ఎస్ పార్టీ 29వ డివిజన్ అధ్యక్షులు కొడకాండ్ల సదాంత్ కు నష్టపరిహారం ఇవ్వాలి అని అన్నారు. జీవనోపాధి కోసం ప్రత్యామ్నాయం చూపాలి. లేనిపక్షంలో దళిత సంఘాలు, గులాబీ శ్రేణులతో కలిసి ఉద్యమిస్తామఆగ్రహం వ్యక్తం చేశారు.

## గొడుగులు, దుప్పట్ల పంపిణీ చేసిన ఏరుకొండ రవీందర్ గౌడ్

**ఆత్మకూర్: ప్రభాతవార్త జనవరి 24**

ఆత్మకూరు మండలంలోని గుడెపాడు బస్టాండ్ వద్ద ఆత్మకూర్ దేశాయి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పరకాల నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరటి పండ్లు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న పేదలకు గొడుగులను పంపిణీ చేశారు.అదేవిధంగా తిరుమలగిరి గ్రామంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేసి మానవతా చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, పేదలు, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని తన వంతు సహాయంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన అన్నారు.




## ధర్మసాగర్ పి హెచ్ సి ఆధ్వర్యంలో బాలిక దినోత్సవ ర్యాలీ



**ధర్మసాగర్ జనవరి 24 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య అధికారి డాక్టర్ బి అరుణ ఆధ్వర్యంలో శనివారం జాతీయ బాలిక దినోత్సవ ర్యాలీ ధర్మసాగర్ పి.హెచ్.సి నుండి ధర్మసాగర్ బస్టాండ్ లోని అమరవీరుల స్థూపం వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పల్లె దావకాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ అలేఖ్య, సూపర్వైజర్లు కె రామ్మోహన్ రావు కె సులోచన ఎం ప్రసన్నకుమారి ఆయుష్ ఫార్మసిస్ట్ కె శ్రీకాంత్ రాఘవేందర్ ఏఎన్ఎం విజయ ఆశా రోహిణి నర్సింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య సాధానికి మూలస్తంభం పత్రికలు

**కాజీపేట్ జనవరి24(ప్రభాతవార్త)**



జాతీయ తెలుగు వార్త దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మేధా హై స్కూల్ చైర్మన్,డాక్టర్,వి.మధుకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి మూలస్తంభం,ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, ప్రజలను చైతన్యం చేయడం, సామాజిక మార్పుకు దోహదపడటం పత్రికల ప్రధాన బాధ్యత. సామాజిక, రాజకీయ, ఆర్థిక,విద్యా విషయాలను నిష్పక్షికంగా అందిస్తూ సమాజ నిర్మాణంలో పత్రికలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి.పేదరికం, సామాజిక అసమానతలు, పర్యావరణ అంశాలు, విద్య వంటి సమస్యలపై ప్రజలను చైతన్యం చేస్తాయి అన్నారు. ఈ ఆవిష్కరణలో స్కూల్ ఉపాధ్యాయులు,కాజీపేట్ మండలం వార్త విలేకర్ మాతకు.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యత

**కాజీపేట్ జనవరి24(ప్రభాతవార్త)**

రోడ్డు ప్రమాద భద్రత భాగంగా 9వ రోజు సజీవంగారండి,కార్యక్రమంలోటి.సత్యనారాయణ, ఏసీపీ ట్రాఫిక్ తో పాటు,హన్మకొండ ట్రాఫిక్ సిబ్బంది, కాజీపేట్ ట్రాఫిక్ సిఐ,పి.వెంకన్న జెఎస్ఎం హై స్కూల్ విద్యార్థులు దాదాపు 110 మంది సిబ్బందితో కలిసి అదాలత్ సెంటర్లో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డు భద్రతా జాగ్రత్తలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ ఎఫెక్ట్స్ మొదలైన వాటి గురించి విద్యార్థులకు వివరించారు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించిన వారికి గులాబీ పువ్వులు, చాక్లెట్లు పంపిణీ చేశారు. వేగ పరిమితులను పాటించడం, మత్తులో డ్రైవింగ్,నివారించడం,జంక్షన్లు,ప్రధాన రహదారులపై ట్రాఫిక్ పోలీసులు, విద్యార్థులు, యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ప్రమాద రహిత ప్రయాణాన్ని ప్రోత్సహించడం రహదారి నియమాలపై బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందించడం. రోడ్డు భద్రత అనేది ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేస్తూ, ప్రమాదాల వల్ల జరిగే ప్రాణ నష్టాన్నితగ్గించుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ట్రాఫిక్ సిబ్బంది,కాజీపేట్ ట్రాఫిక్ సిబ్బంది, వాహనదారులు,తదితరులు పాల్గొన్నారు

# విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లాస్థాయి సమావేశం

వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త 24 జనవరి

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లాస్థాయి సమావేశం కలెక్టర్ డ్రీ. సత్య శారద, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంల నిర్వహించడం జరిగింది. ఈ కమిటీ మీటింగ్ కిమున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ,డిసిపి అంకిత్ కుమార్ అడిషనల్ కలెక్టర్ జి సంధ్యారాణి మరియు కమిటీ సభ్యులు పాల్గొని జిల్లాలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కమిటీలో చైర్మన్, మెంబర్ కన్వీనర్‌తో పాటు మొత్తం 22 మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయడమైనదని అధికారులు తెలిపారు. డిసెంబర్ 31 వరకు నమోదైన మొత్తం 180 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు గాను 75 మందికి రూ.74 లక్షల 48 వేల రూపాయలు మంజూరు చేయగా, ఇప్పటి వరకు రూ.74 లక్షల 35 వేల 500 రూపాయలను ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ఖర్చుల కింద చెల్లించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఎస్సీ ఎస్టీ బాధితులకు చెల్లించవలసిన పెండింగ్



రిక్వైర్మెంట్ కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తాం అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. సివిల్ రైట్స్ డే సందర్భంగా మండలాల వారిగా తహసీల్దారులు, ఎస్ హెచ్ ఓ లు తప్పనిసరిగా పాల్గొని, అట్రాసిటీ కేసులపై ప్రజల్లో అవగాహన కల్పించేలా కళాజాత బృందాల ద్వారా ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రుల్లో చికిత్సలు, పరీక్షల ఫీజులను డిస్ప్లే బోర్డులలో స్పష్టంగా ప్రదర్శించి, అక్కడ పేర్కొన్న ఫీజులనే వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని డాక్టర్ హుస్సేన్ నాయక్ జిల్లా కలెక్టర్‌కు సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో ఒకే విధమైన కన్సల్టెన్సీ ఫీజులు, టెస్టుల ఫీజులు అమలు చేసేలా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కోరగా, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. విద్య, వైద్యం సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తీసుకుంటున్న చర్యలను కమిటీ సభ్యులు అభినందించారు. ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసులు నమోదైనప్పటికీ పోలీసు యంత్రాంగం కేసులు సక్రమంగా నమోదు చేయడం లేదని కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేయగా డీసీపీ అంకిత కుమార్ స్పందిస్తూ, ఈ అంశంపై పర్యవేక్షణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా గుడుంబా, గంజా దొరుకుతున్న ప్రాంతాలను గుర్తించి కఠిన చర్యలు చేపట్టేలా ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమ, ఉమారాణి, వరంగల్ నర్సంపేట వర్ధన్నపేట మామునూరు ఏసీపీలు మరియు కమిటీ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, భూక్య హుసేన్ నాయక్ , నామిండ్ల చిన్నస్వామి, మహంకాళి యాదగిరి, సోమయ్య, సాంబయ్య, రవి మరియు సంబంధిత సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ

### కరపత్రాల ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ కలెక్టర్ ప్రభాతవార్త 24 జనవరి



తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ఉద్యోగాలకు అందిస్తున్న ఉచిత శిక్షణను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్పేయి చేతుల మీదుగా ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ నిరుద్యోగులకు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలతో పాటు ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) వంటి వివిధ పోటీ పరీక్షలకు ఎస్సీ స్టడీ సర్కిల్ హనుమకొండ కేంద్రంలో ఐదు నెలల పాటు ఉచిత శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వార్షిక ఆదాయం రూ.3 లక్షల వరకు ఉన్న అభ్యర్థులు http://tsstudycircle.co.in/ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు 08022026 (ఆదివారం) హనుమకొండలో ఎంపిక పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉచిత శిక్షణ కల్పిస్తామని చెప్పారు. ఈ సదావకాశాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి (డీఎస్సీడీవో), ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కె. జగన్ మోహన్, ఆర్డీవోలు వరంగల్ ,నర్సంపేట సుమ, ఉమా రాణి లు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో బాలికల దినోత్సవం

### 14-18 ఏళ్ల బాలికలకు 'స్నేహ సంఘాలు' - అవగాహనతోనే భవిష్యత్ భద్రం

గీసుగొండ ప్రభాతవార్త.

అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని "కస్తూర్బా గాంధీ బాలికల విద్యాసంస్థ" ఆధ్వర్యంలో ఎస్ ఓ పి. హిమబిందు అధ్యక్షతన జీసీఈసీ (జీసీఈసీ) సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీఎం ఈశ్వర్ మాట్లాడుతూ, మండలంలో 14 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల బాలికల కోసం ప్రత్యేకంగా 'స్నేహ సంఘాలు' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘాల ద్వారా



బాలికలకు భద్రత, పోషణ, ఆరోగ్యం, స్వావలంబన అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు. బాలికల్లో కనిపించే న్యూనత భావాలు, ఫోబియాలు, ఆహార అలవాట్ల వంటి సమస్యలను స్నేహ సంఘాల్లో చర్చించి పరిష్కార దిశగా తీసుకెళ్తామని తెలిపారు. హ్యూమన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు వంటి సామాజిక ప్రమాదాలపై బాలికల స్థాయిలో అవగాహన కల్పించడం అత్యవసరమని, చిన్న వయసులోనే జాగ్రత్తలు నేర్పితే నష్ట నివారణ సాధ్యమవుతుందని ఆయన వివరించారు. దేశ భవిష్యత్తుకు నిజమైన సంపద 14-18 ఏళ్ల బాలికలేనని, వారిని నైపుణ్యవంతంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత సమాజం మొత్తం మీద ఉందన్నారు. గీసుగొండ మండలం గంగదేవిపల్లిలో నిర్వహించిన హరిత పోలింగ్ సెంటర్‌లో ప్రజాస్వామ్యం, పర్యావరణ పరిరక్షణను సమన్వయపరిచేలా కస్తూర్బా విద్యార్థినులు రూపొందించిన చిత్రకళాఖండాలు విశేష ప్రశంసలు పొందాయని, జిల్లా కలెక్టర్, ఎమ్మార్వోతో పాటు మండల అధికారులు బాలికలను అభినందించారని ఈ సందర్భంగా తెలిపారు. మండల సమైక్య కార్యాలయ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు శ్రీలత, సురేష్, నరసయ్య పాల్గొనగా, కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయినిలు గీత, మోనిక, అనూష, డివైన్, రజిని, రమాదేవి, శోభ, ఉష్టశ్రీ, మంజుల తదితరులు, పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ వద్దిరాజు జన్మదిన వేడుకలు

వరంగల్ సిటీ జనవరి24 ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు పురస్కరించుకొని భద్రకాళీ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



పోచమ్మ మైదాన్ జంక్షన్ లో వి ఆర్ సి యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. పండ్లు పంపిణీ, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల్లో వద్దిరాజు రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్, వి ఆర్ సి యూత్ సభ్యులు వినయ్, ఎండి షారుక్ ఖాన్, సిరిమల్లె కిరణ్, సందీప్, ప్రభాకర్, చోటు, మహేష్, మురళి, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలు, రోడ్డు భద్రత అంశంపై అవగాహన

### వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో శీతాకాల శిబిరం

వర్ధన్నపేట/వరంగల్ జనవరి 24 ప్రభాతవార్త

జాతీయ సేవా పథకము శీతాకాల శిబిర కార్యక్రమాల్లో భాగంగా శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వర్ధన్నపేట ఆధ్వర్యంలో దమ్మన్నపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఏడు రోజుల శీతాకాల శిబిరంలో సందర్భంగా, ఆరవ రోజు వర్ధన్నపేట పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఎస్సై సాయిబాబా సైబర్ నేరాలు రోడ్డు భద్రత అనే అంశంపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన కల్పించారు. నేటి యువత హెల్మెట్ ధరించకుండా రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా యువత గా 18 నుంచి 20 సంవత్సరాల మధ్య యువకులు ప్రాణాలు



కోల్పోతున్నారని అన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు బానిస కాకుండా చదువుపై శ్రద్ధ చూపాలని జీవితాన్ని క్రమశిక్షణతో కొనసాగించాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అశ్లీల వెబ్సైట్లు చూడరాదని మత్తు పదార్థాలకు ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపరాదని తెలిపారు. యువత క్రికెట్ పై మోజుతో ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడుతూ అప్పు తీసుకుని తిరిగి చెల్లించలేక యువత ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కని పెంచిన తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని విద్యార్థులు సైబర్ నేరాలు పట్ల రోడ్డు భద్రత పట్ల అప్రమత్తతో ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు. జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మహేష్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యంగా యువత సోషల్ మీడియాకు బాగా ఆడిక్టయి చదువు పైన శ్రద్ధ చూపలేక పోతున్నారని అన్నారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో10వ తరగతి విద్యార్థులు మంచి పర్సంటేజ్ తో ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మణిగ రెడ్డప్ప, దమ్మన్నపేట గ్రామ సర్పంచ్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు దమ్మన్నపేట గ్రామస్తులు హైస్కూల్ విద్యార్థుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా బాల కిషోర్ రెడ్డి

గీసుగొండ ప్రభాతవార్త.

మనుగొండ గ్రామానికి చెందిన తోట అశోక్ తీవ్ర అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, పేదల పెన్నిధి అల్లం బాల కిషోర్ రెడ్డి



మానవతా దృక్పథంతో స్పందించారు. బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని బాల కిషోర్ రెడ్డి తరఫున అల్లం మర్రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు, గీసుగొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, మనుగొండ గ్రామ సర్పంచ్ పేర్ల శ్రావణ్, నాయకులు తుప్పరి వికాస్, తుప్పరి ఉదయ్, బాసాని మధు తదితరులు పాల్గొని అశోక్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# పల్లా నీకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం

## రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్-సీపీఎం కలిసి పోటీ

## - మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని, మంత్రి పర్యటనలో ఆటంకం కలిగించడం సిగ్గుచేటని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సీపీఎం పార్టీతో పొత్తుతో రాబోతున్నామని జనగామ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరిప్రతాప్‌రెడ్డి నివాసంలో టీపీసీసీ సభ్యులు డా.లక్ష్మీనారాయణనాయక్, మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులు పూర్తిచేసి మంత్రిని ఆహ్వానించడంతోపాటు దొంగ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేను కూడా కలెక్టర్ ఆహ్వానించారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక వాగ్దానాలు అమలుచేశారన్నారు. కాగా, కాంగ్రెస్ పథకాలు, ఆరునెలల్లోచేసిన కార్యక్రమాలు



ఎమ్మెల్యేకు గిట్టడంలేదన్నారు. జనగామ ప్రజలు ప్రశాంతంగా ఉండడం జీర్ణించుకోలేక మాజీ కౌన్సిలర్లతో కొబ్బరికాయలు కొట్టించాడన్నారు. అతిథులు ఎంత ఉండాలో అంతే ఉండాలని హితవు పలికారు. సభ్యత లేకుండా కలెక్టర్‌ను అవమాన పరిచేలా ప్రవర్తించారని, తాను తాగి తన కార్యకర్తలకు మద్యం తాగించి తీసుకవచ్చారని ఆరోపించారు. ఒక ఎమ్మెల్యే మాట్లాడాల్సిన మాటలు కావని, నోటితో చెప్పరాని మాటలు మాట్లాడారని ఆరోపించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రముఖులు, అధికారుల ముందు బూతుమాటలు దళితులను అవమానించే విధంగా రాకేష్ అనే దళిత రాష్ట్ర యువన నాయకుడిని అన్నాడా లేక డీసీపీని అన్నాడా దీనిని ఖండిస్తున్నామన్నారు. జనగామతో నీకు సంబంధం ఏమిటీ అని, తెలంగాణ ఉద్యమం చేశావా అని ప్రశ్నించారు. కష్టపడింది మేము ఐతే ఫలితాన్ని దొంగచాటుగా అనుభవిస్తున్నది నువ్వు అన్నారు. దోచుకోవడానికి.. దాచుకోవడానికి వచ్చిన వ్యక్తివి నువ్వు అని, విద్యాసంస్థలునడుపుతూ దొంగ ఓట్లు నమోదు చేయిస్తున్నావని, కాలేజీ పర్మీషన్ రెవన్యువల్ కావాలని ఉచిత వైద్యం అంటున్నావని, నీ మందులన్ని జనరిక్, దొంగమందులేనని ఆరోపించారు. నన్ను స్థానికుడిని కాదు అంటావా.. దొంగ ఓట్లు తీసేస్తే ప్రజలు నన్ను గెలిపించారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆటంకం కలిగించారని, ఇక నీ టర్మ్ అయిపోయేదాకా దొంగ ఓట్ల ఎమ్మెల్యే అంటూ విమర్శిస్తూనే ఉంటామన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఎం కలిసి పోటీచేస్తాయని, ప్రధానంగా పట్టణంలో పోటీచేద్దామని నిర్ణయించామన్నారు. సీట్ల విషయమై చర్చలు జరుగుతున్నాయని, ఒకటి రెండురోజుల్లో అన్నివివరాలు చెబుతామన్నారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల్లో కలిసి పోటీచేయాలని నిర్ణయించామని, జనగామ మున్సిపాలిటీని ఒక మోడల్‌గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో కలిసి పనిచేయాలని భావిస్తున్నామన్నారు. ఎన్నికల్లో సీపీఎం, కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు రెండుపార్టీలు కలిసి పనిచేస్తాయని తెలిపారు. దాదాపుగా సీట్ల విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చామని ఆయన తెలిపారు. సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ కె.రాములు, కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఉజ్వలతో బాలికల అభ్యున్నతికి కృషి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఆడపిల్ల ఉన్న ప్రతీఇల్లు ఎప్పుడు సంతోషకరంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, డీసీపీ రాజ మహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై క్రమం తప్పకుండ వివిధ శాఖల అధికారులను సమన్వయము చేస్తు ఉజ్వల అనే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఆడపిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే ఉజ్వల ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉజ్వల కమిటీలను ఏర్పాటు చేసి బాలికలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు, బాల్య వివాహాల నివారణ, పోక్సో చట్టంపై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. అలాగే బేటీ బచావో - డిజిటల్ హటావో" అనే సందేశంతో బాలికలను డిజిటల్ దుర్వినియోగం నుండి రక్షించాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని, ప్రతి బాలికకు విద్య అందించినప్పుడే నిజమైన సాధికారత సాధ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. క్రీడల్లో, ఎన్‌సీసీ, సాంస్కృతిక కార్యక్రమాలలో ఆడపిల్లలు భాగస్వామ్యం అయ్యేల తల్లిదండ్రులు, ఉపాధ్యయులు దోహద పడాలన్నారు. వారికి సరైన నైపుణ్యాలను అందిస్తే ఆకాశమే హద్దుగా వారి భవిష్యత్ సాగుతుందన్నారు. డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలు, పిల్లలు ఎదుర్కొనే సమస్యలను ఇంటి నుంచే




ఆన్‌లైన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేసే సౌకర్యాన్ని తెలంగాణ పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాతీయ బాలికదినోత్సవం - 2026 సందర్భంగా ఈ కార్యక్రమంలో భాగంగా మిస్ జనగామ - 2026 పేరుతో బాలికలకు మూడు దశలలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిఓ కోదండరాములు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జడ్పీ అదనపు సీఈఓ, జీసీడీఓ గౌసియా బేగం, సీడబ్ల్యూసీ చైర్మన్ ఉప్పలయ్య, సభ్యులు శ్రీలత, కవిత, డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది, బాలికలు ఇతర లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# బ్యాంకులవద్ద నమ్మించి మోసంచేస్తున్న నిందితుడి అరెస్ట్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

బ్యాంకుల వద్ద వయోవృద్ధులను నమ్మించి మోసాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్ట్ చేసి 70వేల నగదు, ఒక మొబైల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు జనగామ ఏసీపీ పండరీ చేతన్ నితిన్ తెలిపారు. శనివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బ్యాంకుల వద్ద వయోవృద్ధులను అమాయక ప్రజలను నమ్మించి మోసంచేస్తున్న నిందితుడి అరెస్ట్‌ను చూపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఏసీపీ పండరిచేతన్ నితిన్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కొడంగల్‌కు చెందిన అడవిమీద నర్సింహులు (40) అనే వ్యక్తి గతంలో వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు. నిందితుడుపై గతంలో యాదాద్రి భువనగిరి జిల్లా



యాదగిరిగుట్టలో కేసులు నమోదైనట్టు ఆయన వివరించారు. జనగామ జిల్లా కేంద్రంలో గత సంవత్సరం నవంబర్లో రెండు కేసులు జనవరిలో ఒకకేసు నమోదు అయ్యిందని తెలిపారు. ప్రధానంగా బ్యాంకులకు వచ్చే అమాయకులను, బస్టాండ్‌వద్ద రోడ్‌పై నడుచుకుంటు వెళ్లుతున్న వయో వృద్ధులను వారితో బంధువులమని, పరిచయం పెంచుకొని వారికి మాయమాటలు చెపుతూ టిఫిన్, టీ తాగుతామని చెప్పి నమ్మించి తీసుకెళ్లడం, వారి నుండి డబ్బులు, బంగారం తీసుకొని దొంగిలించిన కేసులో జైలుకు కూడా వెళ్లాడన్నారు. జైలు నుంచి విడుదలైన తరువాత గ్రామంలో కూలీ పనులకు వెళ్లుతున్న క్రమంలో ఆరోగ్యం బాగాలేకపోవడంవల్ల డబ్బులకోసం మరల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో చోరీ చేయడానికి రాగా అనుమానంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతో గతంలో చేసిన నేరాలు అన్ని ఒప్పుకున్నాడని, అతని వద్ద సోదాలు చేయగా 70వేల నగదు, ఒక మొబైల్ ఫోన్ లభ్యమైందని తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసుకుని కోర్టులో హాజరు పరుస్తున్నట్లు ఏసిపి పండరీ చేతన్ నితిన్ తెలిపారు. నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న జనగామ సిఐ పి.సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ ఎం.భరత్, కానిస్టేబుళ్లు కర్ణాకర్, కృష్ణలను జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరిచేతన్ నితిన్ అభినందించారు.

## జనగామ వార్త



# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు త్వరగా పూర్తిచేయాలి

జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :



ఈనెల 26న భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లు త్వరగా పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. వేడుకలు జరిగే ధర్మకంచ స్టేడియంని శనివారం అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకల్ ప్రకారంగా డయాస్ ఏర్పాట్లు, వివిధ రకాల పూలతో అందంగా ముస్తాబు, వివిధ విభాగలుగా సీటింగ్ గ్యాలరీలు, మైదానం అంత పరిశుభ్రంగా పెట్టడం, బారికేడ్ ల ఏర్పాటు, తాగునీరు వసతి, అంబులెన్స్, ఫైర్ వాహనం మొదలగు అంశాల మీద సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఏసీపీ పండరి చేతన్, ఆర్డివో గోపిరాం, డీఆర్‌డీఏ పీడీ వసంత, మున్సిపల్ కమిషనర్, ఆర్ అండ్ బి, విద్య, మెడికల్, పంచాయతీ రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ నమోదు లక్ష్యంపై సమీక్ష

జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :



ప్రి మెట్రిక్ స్కాలర్షిప్ నమోదు లక్ష్యాన్ని సాధించే అంశంమీద ఎంపీడీఓలు, ఎంఆర్ఓలు, ఎంఈఓలతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఉదయం క్యాంపు కార్యాలయం నుండి జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నోడల్ అధికారులు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్లు సజావుగా నమోదుకోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఇ-పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తుల నమోదులో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీఎస్‌డీఓ విక్రమ్ పాల్గొన్నారు.

# హృతిక్‌రెడ్డి కి నివాళులర్పించిన వరంగల్ ఎంపీ

చిల్పూర్, జనవరి 24 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థి తోకల హృతిక్‌రెడ్డి ఇటీవల జర్మనీలో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందాడు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య శనివారం మల్కాపూర్ గ్రామానికి చేరుకొని హృతిక్‌రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హృతిక్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఎంపీ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. యువ వయసులోనే హృతిక్ రెడ్డి మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. విద్యార్థి భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు ఈ ఘటన తీరని లోటుగా మారిందన్నారు. కార్యక్రమంలో చిల్పూర్ గుట్ట దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, సర్పంచ్ లావణ్య మల్లారెడ్డి, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, మాజీ కార్పొరేటర్ మాధవి, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విబిజీ రామ్ జీ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలి

తరిగొప్పుల, జనవరి 24 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం విబిజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దుచేసి పాత విధానాన్నే కొనసాగించాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ అన్నారు. బొంతగట్టు నాగారం, భోజ్యతండ తదితర గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌ల ఫోరం, పార్టీ నాయకులతో కలిసి అర్జీలు ఇచ్చారు. వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గ్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్)ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి పాత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని కొనసాగించాలని కోరారు.




# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన ఏ హామీని పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ 30 వార్డుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి అయిన ఒక్క హామీని కూడా పూర్తిగా హమాలు చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను ప్రతి గడపగడపకు బాకీ కార్డు రూపంలో పంచాలన్నారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు బాకీ ఉన్న కాంగ్రెస్‌కు మున్సిపల్ ఎన్నికల్లో ఓటుఆడిగే హక్కులేదన్నారు. రెండు సంవత్సరాలుగా నర్సంపేటలో అభివృద్ధి కొంటుపడిందన్నారు. ఎన్నికల కోసం ఆగమేగాల



మీద ఒక్కొక్క రోడ్డుకు మూడు మూడు రాళ్లతో శంకుస్థాపన చేస్తున్నారన్నారు. హామీలు అమలు చేయలేదు, అభివృద్ధి చేయలేదు ప్రజలు నిలదీస్తారని భయంతో ఎమ్మెల్యే వార్డుల మీద పరుగులు పెడుతున్నారన్నారు. ఆనాడు శాంతియుత వాతావరణంలో ప్రజాస్వామ్య పాలనలో కేసీఆర్ నాయకత్వంలో మీ బిడ్డ గా నేను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ఎ ఒక్క వర్గానికి అన్యాయం జరగకుండా పనిచేసానన్నారు. ఏ పార్టీ వాళ్ళైనా వ్యక్తిగత కుట్రలు చేయకుండా తప్పుడు కేసులకు తావివ్వకుండా అన్ని వర్గాల ప్రజలకి పనిచేస్తానన్నారు. అభివృద్ధినీ సకాలంలో తక్కువ సమయంలో కరోనా మహమ్మరని ఎదిరించి ఆనాడు బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధిగా అభివృద్ధి చేసానన్నారు. నేను చేసిన అభివృద్ధిని మున్సిపల్ ఎన్నికలలో ప్రజల ముందు పెట్టాలి తద్వారా నర్సంపేట గడ్డపై గులాబీ జెండా ఎగుర వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆర్ఎస్ఎస్ రాష్ట్ర డైరెక్టర్, మాజీ ఓడీసీఎంఎస్ ఛైర్మెన్, జెడ్పీ వైస్ చైర్మన్, నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ వైస్ చైర్మన్, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంపీపీ లు, మాజీ జడ్పీటీసీ లు, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, ఎన్నికల కన్వీనర్లు, పట్టణ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళ నాయకులు, పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరవేద్దాం

**నర్సంపేట, జనవరి 24, ప్రభాతవార్త**

రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేద్దామని బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. శుక్రవారం రానున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట నియోజకవర్గ ఎన్నికల వార్డు ఇన్చార్జుల, పోటీకి సిద్ధమైన అభ్యర్థుల విజయ సంకల్ప సభ బిజెపి పట్టణ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి రావు పద్మ, జిల్లా ఎన్నికల కో కన్వీనర్ కంభంపాటి పుల్లారావు పాల్గొన్నారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం




జరిగింది. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రవేశపెట్టిన ప్రతి పథకానికి ప్రతి ఇంటికి చేరవేసేలా ప్రతి కార్యకర్త కంకణబద్ధంగా పనిచేయాలని సూచించారు. బిజెపికి 60 శాతం ఓట్లు వేయించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. గతంలో బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ అభివృద్ధికి చేసిన ఉద్యమాలు ప్రజలకు ఒక్కసారి గుర్తుచేసి, ఓటు అడగాలని అన్నారు. రాబోవు ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణపై స్థానిక నాయకులతో కలసి చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల కో కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, గడల కుమార్, కందిమల్ల మహేష్, జిల్లా కార్యదర్శులు గుడుపూడి రాధాకృష్ణ, గోకే వెంకటేష్, మంద శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎర్రగోల్ల భరత్ వీర్, మండల అధ్యక్షులు గూడూరు సందీప్, జిల్లా నాయకులు బండి సాంబయ్య యాదవ్, కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి పొట్టి శ్రీనివాస్ గుప్తా, నియోజకవర్గ నాయకులు శీలం సత్యనారాయణ, జుర్రు రాజు, కొనుముల పృథ్వీరాజ్, పంజర్ల రామ్, పొదిళ్ళ రామచందర్, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు

**నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన అనంతుల రాజు కుమార్ గౌడ్ తండ్రి రాములు అనారోగ్యంతో శనివారం మరణించారు. విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ రాములు గౌడ్ పార్థీవ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా పాక్స్ మాజీ వైస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళి, జర్నలిస్ట్ లు అశోద భాస్కర్, ఎండి. పాషా, పాయినేని రాజేశ్వర్ రావు, నల్లబెల్లి మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్త, సీఐ పుల్లూరి రంజిత్ గౌడ్, గౌడ సంఘం నాయకులు తిప్పని



రవీందర్ గౌడ్, డీలర్ కక్కెర్ల యాదగిరి గౌడ్, అనంతుల వెంకటేశ్వర్లు గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, అనగోనితిరుపతి గౌడ్, పుల్లూరి సాంబయ్య గౌడ్, నాగపూరి రవి గౌడ్, బూర కృష్ణ గౌడ్, రాజేందర్ గౌడ్, రవి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వేముల సుదర్శన్ గౌడ్, బూర్గు శ్రీనివాస్ గౌడ్, మోకుదెబ్బ దుగ్గొండి మండలం అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, తాబేటి ప్రవీణ్ గౌడ్, గండి లక్ష్మణ్ గౌడ్, గాదెగోని బైక్సపతి గౌడ్, మాధాసి రవి తదితరులు పాల్గొన్నారు.

**-పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు....**

అనంతుల రాములు అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ పరామర్శలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గందే శ్రీనివాస్ గుప్తా, గ్రామ సర్పంచ్ మంద రాజిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మూరాల ప్రతాప్ రెడ్డి, తౌట్ రెడ్డి రాజిరెడ్డి, ఇంగ్లీ రవి, అబ్బు విజయేందర్ రెడ్డి, గ్రామ వార్డ్ మెంబర్స్ గంగారపు వినయ్, హింగే రమేష్, విక్రమ్ మరియు గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు ఉన్నారు. .

# నల్లబెల్లి ఇన్చార్జి ఎంపీడీవోగా శ్రీనివాసరావు

**నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త**

నల్లబెల్లి ఎంపీడీవో శుభ నివాస్ ఇటీవల సెలవుపై సుమారు నెలల రోజులు వెళ్లగా నర్సంపేట ఎంపీడీవో ఏ శ్రీనివాసరావును నల్లబెల్లి ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టాలని జడ్పీ సీఈఓ ఆదేశాలు జారీ చేశారు. అధికారి ఆదేశాల మేరకు శనివారం నల్లబెల్లి



మండల ఇన్చార్జి ఎంపీడీవోగా ఏ.శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. వీరికి మండల పంచాయతీ అధికారి పి రవి. కార్యాలయ సూపరిండెంట్ అబిద్ అలీ. ఉపాధి హామీ ఏపీవో వెంకట్ నారాయణ. సిబ్బంది. పంచాయతీ. ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యత



**నల్లబెల్లి, జనవరి 24, ప్రభాతవార్త**

అనుభవం అంకితభావం అర్హత కలిగిన ఉపాధ్యాయులచే నిర్వహిస్తున్న అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని మండలంలోని దస్తగిరిపల్లి గ్రామ సర్పంచ్ పులి రమేష్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం దస్తగిరిపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణు కుమార్ ఆధ్వర్యంలో నూతన గ్రామపంచాయతీ పాలకమండలికి సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ నేడు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నిలిచిన అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే వారి పిల్లలను విద్యను అభ్యసించేలా చేయాలని ఆయన కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో పాటు అంగన్వాడి బాలబాలికలకు ఉచిత దుస్తులకు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ భాష బోయిన సంధ్య వార్డు సభ్యులకు. పంచాయతీ కార్యదర్శి గుల్లపల్లి శ్రావణ్ కు ఉపాధ్యాయ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ కిషోర్ అంగన్వాడీ టీచర్స్ సుమలత విద్యార్థులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు

**ఖానాపురం, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇటీవల కాలంలో దొంగలు గుడి ప్రాంగణంలోని హుండీని పగలకొట్టి హుండీలో ఉన్న నగదును దొంగలించుకొని పోగా మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉండటం కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి దాతలను కోరగా హైదరాబాద్ వాస్తవ్యులైన నిమ్మగడ్డ శ్రీనివాస్‌రావు, పెద్దారావు, శ్రీధర్, సీహెచ్ వరప్రసాద్, సీహెచ్ కోటేశ్వర్‌రావు, కే.వెంకటరెడ్డి, ప్రసాద్‌ల సహకారంతో రూ.43వేల రూపాయలు సీసీ కెమెరాల ఏర్పాటుకు అందించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. వీరికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచ్ ఉపసర్పంచ్‌లకు ఘన సన్మానం

**చెన్నారావుపేట, జనవరి 24, ప్రభాతవార్త**



చెన్నారావుపేట గ్రామ నూతన సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాసులకు శనివారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ మేరకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మానుపాటి పాపమ్మ ఆధ్వర్యంలో హైస్కూల్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి సర్పంచ్ ఉప సర్పంచ్లకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. అలాగే విద్యార్థుల సంఖ్య ను పెంచేలా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈదునూరి రవీందర్ రెడ్డి,, ఉపాధ్యాయులు, వేముల కిషోర్, పోలేపల్లి రవి, రజిని, ఉమాదేవి, తన్వీర్, ఇల్ల సూరయ్య, అనిల్, రాజు, క్రాంతికుమార్ ,రాజశేఖర్, సునీల్ సీఆర్పీ సంపత్ ,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధిక ఆదాయం వచ్చే పంటలను సాగుచేయాలి

**రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

మొగుళ్లపల్లి,ప్రభాతవార్త

రైతులు తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మొగుళ్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామంలో రూ.13 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థం గల మార్కెట్ గోదాం నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళ సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 20 లక్షల ఎకరాలు పామాయిల్ సాగుకు అనుకూలమైన భూములు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో పామాయిల్ సాగు జరగడం లేదని పేర్కొన్నారు. రైతులను ప్రోత్సహిస్తూ పామాయిల్ సాగు విస్తరణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పామాయిల్ పంటను నిక్కచ్చిగా మద్దతు ధర లభిస్తుందని ఇప్పటికే టన్నుకు రూ.20 వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అంతర పంటలు సాగు చేపట్టి రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. పామాయిల్ సాగుకు ఎకరానికి సంవత్సరానికి రూ.51 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలు లక్ష్యాల మేరకు పనిచేయాలని, నిర్దేశిత లక్ష్యాలు నెరవేర్చకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతాంగానికి ఇప్పటివరకు లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసిందని స్పష్టం చేశారు. 21 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రైతులకు 3 వేల కోట్లు సన్నరకం ధాన్యానికి బోనస్ చెల్లించినట్లు తెలిపారు. 16 వేల కోట్ల వ్యయంతో ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్ గోదాం నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. అనంతరం గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళ స్వయం సహాయక సంఘాలకు స్త్రీ నిధి, బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న



పార్లమెంట్ సభ్యులు శ్రీమతి డా కడియం కావ్య మాట్లాడుతూ మార్కెట్ గోదాం నిర్మాణం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. తన ఎంపీ నిధుల ద్వారా భూపాలపల్లి నియోజకవర్గంలో రైల్వే లైన్, విద్యాలయాలు తదితర అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ కృషి చేస్తానని తెలిపారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రైతులు కష్టపడి పండించిన పంటలకు సరైన మార్కెట్ ధరలు లభించని పక్షంలో పంట నిల్వ చేసుకునే సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాం నిర్మాణానికి చర్యలు తీసుకుందని తెలిపారు. మెయిన్ రోడ్ నుండి గోదాము వరకు రహదారి సౌకర్యం కల్పించేందుకు 2 కోట్ల 50 లక్షల వ్యయంతో పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో మోడల్ మార్కెట్తో పాటు మిర్చి పరిశోధన కేంద్రం, అదనపు సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాంతంలో రైతులు వరి, మిర్చి, పత్తి అధికంగా సాగు చేస్తుంటారని తెలిపారు. చిట్యాల, జడల్ పేటలో అదనపు గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. బుద్దారం ప్రాంతంలో కూడా 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదాం నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎరువులు, విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల పక్షాన ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ఈ ప్రాంత రైతులకు మార్కెట్ గోదాం నిర్మాణం వల్ల పంట నిల్వ, విక్రయ సౌకర్యాలు మెరుగవుతాయని. రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు..

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావును అభినందించిన తుమ్మల నాగేశ్వరరావు....**

మొగుళ్లపల్లి మండలంపాత ఇస్సీపేట గ్రామంలో 19.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గోదాము, జిల్లా కేంద్రంలో కూడళ్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు శంకుస్థాపన, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు, చేనేత రుణాలు మాఫీ, వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఒక్క గోడౌన్ శంకుస్థాపనకు పిలిచి, నియోజకవర్గానికి మరిన్ని గోడౌన్ లు, సొసైటీలు, మోడల్ మార్కెట్ వంటి మరిన్ని అభివృద్ధి పనులు కావాలని అడిగారని అభినందించారు. ఇలా కష్ట పని చేసే ఎమ్మెల్యేను గెలిపించుకున్న ప్రజలను అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని ప్రతి గడపను టచ్ చేసిన ఎమ్మెల్యే రాష్ట్రంలో గండ్ర సత్యనారాయణ ఏకైక ఎమ్మెల్యే అని అభినందించారు. నాకు పరిచయం అయినప్పటి నుండి చూస్తున్నా. ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజల్లో ఉంటూ, అభివృద్ధి కొరకు అహర్నిషలు కృషి చేస్తారని అన్నారు. ప్రజల కొరకుకష్టపడి పనిచేయాలనే తపన ఉన్న మంచి ప్రజాప్రతినిధి మీ ఎమ్మెల్యే సత్యనారాయణ అన్నారు.

**ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం.....**

మొగుళ్లపల్లి మండలం పాత ఇస్సిపేట గ్రామానికి చెందిన ఇందుర్తి ఓంకారు మంజూరైన ఇందిరమ్మ ఇల్లును శనివారం రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార మార్కెటింగ్ శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదలందరికీ సొంత ఇంటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గృహ నిర్మాణ పథకాల ద్వారా పేద కుటుంబాలకు భద్రత, గౌరవం లభిస్తుందని పేర్కొన్నారు. ఇంటి ప్రారంభోత్సవ అనంతరం లబ్దిదారుడికి మంత్రి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, రాష్ట్ర వేర్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్, డీఎంఒ ప్రవీణ్ రెడ్డి, డీఆర్డిఒ బాలకృష్ణ, డిఎఒ బాబురావు, ఉద్యానవన అధికారి సునీల్, ఎంఆర్ ఓ సునీత, ఎంపిడివో సురేందర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుమ్మడి శ్రీదేవి, తక్కళ్ళపల్లి రాజు, సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.




## మార్నింగ్ వాక్‌లో మాజీ ఎంఎల్ఎ

భూపాలపల్లి, జనవరి24, ప్రభాతవార్త



గుడ్ మార్నింగ్ భూపాలపల్లి కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటి పరిధిలోని సుభాస్‌కాలనీలోని జయశంకర్ పార్క్‌లో మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా బిఆర్ఎస్ అద్యక్షురాలు గండ్ర జ్యోతి వాకింగ్ చేస్తూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించటం జరిగింది. సుభాస్‌కాలనీలో పర్యటించిన క్రమంలో ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పార్క్‌లో గల ఓపెన్ జిమ్ సెంటర్‌ను పరిశీలించి నిరుపయోగంగా మారిన జిమ్‌ను రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సింగరేణి జీఎంకఉ ఫోన్ చేసి కోరటం జరిగింది. టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో కాకతీయుల కుడ్య చిత్రాలను సంరక్షించాలి

గణపురం(భూపాలపల్లి), జనవరి24, ప్రభాతవార్త



కాకతీయుల చారిత్రక సంపద కోటగుళ్లు ఆలయంలో ఉన్న సుమారు 800 ఏళ్ల నాటి అరుదైన కుడ్య చిత్రాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని టీం అఫ్ రిసెర్చ్ ఆన్ కల్చర్ హెరిటేజ్ (టార్చ్) కార్యదర్శి, చరిత్రకారుడు అరవింద్ ఆర్య అన్నారు. గత మూడు రోజులుగా కోటగుళ్లు ఆలయ సముదాయాల్లో కుడ్య చిత్రాలను టార్చ్ ఆద్వర్యంలో నలుగురు బృందం పరిశీలించి పోటోలు, వీడియోలు చిత్రికరించారు. ఈ సందర్భంగా ఆరవింద్ ఆర్య మాట్లాడుతూ శిల్పసంపద నిర్లక్షానికి గురవుతున్నాయని ఆలయ రాతి దూలాలు, పైకప్పు పలకలపై సహజ రంగులతో చిత్రించిన నర్తకులు, కిన్నెరలు, హంసలు వంటి దృశ్యాలు నేటికి కాకతీయుల కళా నైపుణ్యంకు నిదర్శనంగా నిలుస్తున్నాయని అన్నారు. కాలక్రమంలో వాతావరణ ప్రభావాలు, సరైన సంరక్షణ లేకపోవటం వలన ఈ చిత్రాలు మసకబారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కుడ్య చిత్రాలకఉ సంబందించిన అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కోటగుళ్లలోని ఈ అమూల్యమైన కుడ్యచిత్రాలను కాపాడితే భవిష్యత్ తరాలకు కాకతీయుల కళావైభవంను అందించినట్లవుతుందని అభిప్రాయపడ్డారు. తాళ్లపల్లి నందకిషోర్, అరుణ్‌కుమార్ నలిమెల, నవీన్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలకు బోర్డుల బహుకరణ

చిట్యాల, జనవరి 24 ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు స్థానిక గ్రామస్తులైన రూప నైట్ (కోడెల రూప) రయాన్ నైట్ దంపతుల కూతురు పుట్టి న రోజు సందర్భంగా శనివారం 30 వేల విలువ గల 5 పెద్ద వైట్ , బ్లాక్ బోర్డులులను కళాశాలకు బ హుమతి గా అందజేశారు. రాయన్ నైట్, రూప నైట్ లు అ మెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. వా రి కుమార్తె రియా నైట్ పుట్టి నరోజు సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యా ర్థులకు ఈ వైట్ బోర్డు లు బ హుమతిగా ఇచ్చి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఒక్కొ క్క బోర్డు రూ 6 వేలు ఉంటుందని, వాటితో పాటు ఐదు డస్టర్లు, 15




మార్క ర్లను బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ శ్రీదేవి మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు విద్య బోధన కోసం వైట్ బోర్డులు ఎంతగానో ఉపయోగపడతా యన్నారు. ఈ సందర్భంగా రియానైట్ కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపారు..అదే విధంగా వారి తల్లిదం డ్రులైన రయాన్ నైట్ రూపాన నైట్ దం పతులకు కళాశాల విద్యా ర్థుల తరఫున టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తరపున ప్రత్యేక కృతజ్ఞ తలు, అభినందనలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆమె సోదరులు కోడెల సదానందం, భద్రయ్య, లెక్చరర్లు బాల కృష్ణ ,యుగేందర్, సురేష్, తి రుమల్ రావు, కరుణాజీ, ఉ మాదేవి, రమేష్, ఉమ, కళా శాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో గేదె మృతి

చిట్యాల, జనవరి 24 ప్రభాతవార్త :



మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో దున్నపోతు మృతి చెందిన సంఘటన చిట్యాల మండలం జూకల్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామస్తులు కథనం గజనాల సుభాష్ చందర్ అనే రైతు గేదె ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మృతి చెందింది. గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గజనాల సుభాష్ చందర్ అనే పాడి రైతుకు చెందిన గేదెను గ్రామ శివారులో మేతకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో కరెంట్ తీగలు తగలడం తో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ రూ.50,000 లు ఉంటుందని, బాధిత రైతు సుభాష్ చందర్ తెలిపారు. ఉన్నపలంగా గేదెను కోల్పోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా గ్రామస్తులు కోరారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**బయ్యారం,జనవరి24,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ బి.శోభన్‌బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం విద్యార్థులచే యువర్ ఓట్ యువర్ రైట్, ఓట్ ఫర్ ఫ్యూచర్ నినాదాలు చేయించి ఓటు విలువ గురించి వివరించినట్లు శోభన్‌బాబు తెలిపారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలో కుల, మత, వర్గ, వర్ణ, ప్రాంతీయ వివక్షత లేకుండా 18సంవత్సరాలు నిండిన వారందరికి భారత రాజ్యంగం ఓటుహక్కు కల్పించిందన్నారు. వార్డెన్ లాలయ్య, పిడి వాలు, ఉపాధ్యాయులు హీరాసింగ్, శ్రీను, వీరు, రవి,కృష్ణవేణి, కాంతారావు, తులసిదాస్, అంజయ్య, వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫొటోగ్రఫి పోటీలో బయ్యారం ఫొటోగ్రాఫర్‌కు మొదటి బహుమతి

**బయ్యారం,జనవరి24,ప్రభాతవార్త:**





ప్రముఖ ఆర్ట్ ఫొటోగ్రాఫర్ పిల్లి సతీష్ జ్ఞాపకార్థం లంబాడ జీవన విధానంపై జనవరి 22,23 తేదీల్లో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఫొటోగ్రఫి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బయ్యారం మండలానికి చెందిన సీనియర్ ఫొటోగ్రాఫర్ కేస సందీప్ మొదటి బహుమతి సాదించగా రెండవ బహుమతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చీరాలకు చెందిన అరవింద్, సూర్యాపేట జిల్లాకు చెందిన శ్రీనివాస్ మూడవ బహుమతి సాదించారు. ఫొటోగ్రఫి జిల్లా అధ్యక్షుడు తోట సుభాష్, గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సందీప్, కోశాధికారి రవి, బాబురావు, ఫొటోగ్రాఫర్‌లు షరీఫ్, వంశీ, రఘు, వర్క్‌షాప్ నిర్వహకులు శంకర్, యాని, న్యాయ నిర్ణేతలు శ్రీనివాసచారి, నాగు, మెంటర్ సునిల్, ఇతర ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## శుక్రవారం బిజెపి, శనివారం కాంగ్రెస్, మరుసటిరోజు ఏ పార్టీయె

**బయ్యారం,జనవరి24,ప్రభాతవార్త:**

బయ్యారం మండలంలోని నామలపాడు పంచాయతీ ఐదవ వార్డు సభ్యులు చీమల కృష్ణ శుక్రవారం బిజెపి మండల కార్యదర్శులు రామ్మూర్తి, శ్రీనివాస్‌ల సమక్షంలో బీజేపీ పార్టీలో చేరినట్లు పత్రికా ప్రకటన ఇచ్చారు. శనివారం కాంగ్రెస్ నాయకులు సూర్నపాక వెంకన్న, సాగర్, జంపన్నల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. బిజెపి పార్టీలో నన్ను బలవంతంగా చేర్పించారని అన్నారు. చీమల కృష్ణ ఇలా రోజుకో పార్టీ మారుతుండడంతో రేపు ఏ పార్టీలో చేరుతాడోనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



## పందిపంపుల గ్రామంలో క్షేత్రస్థాయి సందర్శన

**-వ్యవసాయ అధికారి కే.రాజు**

**బయ్యారం,జనవరి24,ప్రభాతవార్త:**



మండలంలోని ఏజెన్సీ ప్రాంతం పందిపంపుల గ్రామంలో రైతుల వ్యవసాయ క్షేత్రాలను శనివారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఎరువుల పంపిణీ, రైతుకార్డు ఉపయోగంపై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. రైతు కార్డులు ఉంటే అందరికి ఎరువులు సక్రమంగా అందుతాయని కార్డు తీసుకొని వారు వెంటనే వ్యవసాయ శాఖ కార్యాలయానికి వెళ్లి తీసుకోవాలని సూచించారు. ఎరువుల విషయంపై ఎలాంటి ఆందోళన చెందవద్దని, రైతులకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఎరువుల పంపిణీపై ఏ ఇబ్బంది ఉన్నా నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఏఈవో అఖిల్, సొసైటి సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ టౌన్,జనవరి24,ప్రభాతవార్త:**



ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌ను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ ఆవిష్కరించారు. అనంతరం మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు మూడు రోజులు సెలువులు మంజూరు చేయాలని కోరారు. జెసి సానుకూలంగా స్పందించి పై అధికారులకు ఫైల్ పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్సం అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి మోకాళ్ల రామచంద్రు, వాసం నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు సిద్దబోయిన బిక్షమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్, లక్ష్మినారాయణ, సమ్మయ్య, రవీంద్ర, కృష్ణ, వెంకన్న, వీరస్వామి, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో అకస్మిక తనిఖీలు

**-జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,జనవరి24,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను శనివారం జిల్లా వ్యవసాయ అధికారిణి బి.సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని మానుకోట అగ్రిమాల్, రాజరాజేశ్వరి ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి పురుగుమందుల లైసెన్స్, వాటి గడువు తేదీ, స్టాక్ రిజిస్టర్‌లు, ఈపాస్ మిషన్‌లు, నిల్వ ఉన్న బస్తాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. రైతులకు అధికధరలకు మందులు విక్రయించినా, నాసిరకం మందులు అమ్మిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లైసెన్స్ కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. యూరియా విక్రయించిన వారి వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఈ తనిఖీల్లో డివిజన్ ఏడిఏ శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి ఎన్.తిరుపతిరెడ్డి, టెక్నికల్ ఏవో శ్రీదేవి పాల్గొన్నారు.



**మహబూబాబాద్ వార్త**



మహబూబాబాద్, తొర్రూరు

## బయ్యారంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్

**బయ్యారం,జనవరి24,ప్రభాతవార్త:**



గార్ల,బయ్యారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో హెడ్‌కానిస్టేబుల్ ఖాజావుద్దిన్ ఆధ్వర్యంలో ప్రధాన రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్‌కానిస్టేబుల్ ఖాజావుద్దిన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని ప్రయాణికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

**మహబూబాబాద్ క్రైమ్,జనవరి24,ప్రభాతవార్త:**



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావులు అన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ తరుపున అమలు చేస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా ఎస్పి శబరీష్ ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణ సమయంలో చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణనష్టానికి దారి తీస్తుందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన పెరుగుతుందని, ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడుపకపోవడం వంటి అంశాలపై ఎస్పి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల వలన జరిగే మరణాలు కుటుంబాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించి అరైవ్ అలైవ్ సందేశాన్ని ఆచరణలో పెట్టాలని ఎస్పి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎస్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు

**మహబూబాబాద్ టౌన్,జనవరి24,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయశాఖ పరిపాలన అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో శనివారం సిపిఎస్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె ముబిన్ అహ్మద్ ఆధ్వర్యంలో సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ సిపిఎస్‌సియు తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ సెంట్రల్ ఫోరం జిల్లా కార్యదర్శి సింగు రమేష్, న్యాయశాఖ ఉద్యోగులు పొలెపల్లి శ్రీనివాస్, అహ్మద్ ఖాన్, భారత్ రమేష్, అమరేందర్, సంతోష్‌కుమార్, వీరునాయక్, వీరలక్ష్మి, ఉమాంజలి, శైలజ, శ్రావంతి, చైతన్యప్రియ, స్రవంతి, నిరీక్షణ, భవాని, రుచిత, జితేందర్‌రెడ్డి, సత్యనారాయణ, అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్

*ఇనుగుర్తి, జనవరి 24, ప్రభాతవా*

మ్తండల కేంద్రంలో ఇటీవల బైక్ ప్రమాదంలో మృతి చెందిన సంగెం శివమణి కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం నాడు



పరామర్శించారు. అనంతరం ఆర్థిక సాయం, బియ్యం, నిత్యావసర సరుకుల అందజేశారు. వార్డు సభ్యులు గాద్దుల సరిత రాజాలు, మొహమ్మద్ నూర్జహాన్ రహీం మరియు మాజీ ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్ లు బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 50 కేజీల బియ్యం మరియు 15 కేజీల వంట నూనెను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో బాధిత కుటుంబానికి అండగా ఉండాలని, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష ్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగాం రాజు, సంగెం మహేష్, హరీష్, శ్రీకాంత్, రంజిత్, సతీష్, సాయి, సిద్దు, నాంపల్లి అజయ్, వల్లముల యాకన్న, సముద్రాల దిలీప్ మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు ప్రజాప్రతినిధులకు సన్మానం

*నెల్లికుదురు,జనవరి 24,ప్రభాతవార్త*

మున్నూరుకాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు ఇటీవల గ్రామ సర్పంచ్‌లుగా,ఉప సర్పంచ్‌లుగా,వార్డు సభ్యులుగా (ప్రజాప్రతినిధులుగా) ఎన్నికైన సందర్భంగా మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో



శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో మండల అధ్యక్షులు సలుగు హన్మంతు అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాప్ర తినిధులుగా నెల్లికుదురు సర్పంచ్‌గా ఎన్నికైన పులి వెంకన్న,రామన్నగూడెం సర్పంచ్‌గా ఎన్నికైన బండి శ్రీనివాస్,నైనాల సర్పంచ్‌గా ఎన్నికైన యాసం సంధ్యరమేష్,ఉమ్మడి నెల్లికుదురు మండలంలోని చెట్లముప్పారం సర్పంచ్‌గా ఎన్నికైన రాయిలి భవాణిశేఖర్,ఆలేరుకు చెందిన చెన్నం నాగేశ్వర్ రావు,మదనతుర్తి కొక్కు జగ్జీవన్,సీతరాంపురం ఏలేందర్,రామన్నగూడెం కనుకం క్రిష్ణ,మేచరాజుపల్లి దొడ్ల తిరుపతి,ఆది చంద్‌లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు యాసం రమేష్,రాయిలి ఉప్పలయ్య,మండల ప్రధాన కార్యదర్శి పాశం రమేష్,మద్ది వెంకటేశ్వర్లు,వద్ది ముత్తయ్య,గడ్డల సోమయ్య,కడారి వెంకటరమణ,సలుగు వీరేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## భోళా శంకరుడు.. వద్దిరాజు రవిచంద్ర

### మండలంలో ఘనంగా జన్మదిన వేడుకలు

### రక్తదానం, వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ

### పార్టీలకతీతంగా సంబరాలు

*ఇనుగుర్తి, జనవరి 24, ప్రభాతవా*

బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు, గాయత్రి గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత ఎంపీ, ఇనుగుర్తి వాస్తవ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదిన వేడుకలు మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలో మరియు చిన్న నాగారం, చిన్నముప్పారం, లక్ష్మీ ్మపురం, అయ్యగారిపల్లి, కోమటిపల్లి వివిధ గ్రామాల్లో అంగరంగవైబవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర అభిమానులు, శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్ల పంపిణీ చేశారు. అనేని గ్రామాల్లో పార్టీలకతీతంగా కేక్ కట్ చేసి ఇనుగుర్తి మండల అభివృద్ధికి కట్టుబడి ఉండి అన్ని పార్టీల నేతలకు శ్రేయోభిలాషునిగా ఉన్న రవిచంద్ర జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పార్టీలకతీతంగా నాయకులు ప్రజలు పాల్గొనగా మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి ఆలయంలో అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అనంతరం పెద్ద బస్టాండ్ సెంటర్లో ఎంపీ బర్త్ డే కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం చావడి కమ్యూనిటీ హాల్ వద్ద రవిచంద్ర సోదరుడు వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు, వద్దిరాజు యూత్ అసోసియేషన్ బాధ్యులు బీర రజినీకాంత్ ల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దాదాపు 50 మంది నాయకులు యువకులు, అభిమానులు రక్తదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూనే ఆలయాల నిర్మాణానికి సహకారం అందిస్తూ ధార్మిక సేవలు చేస్తూ, మరోవైపు ఎంతోమంది అభాగ్యులను, అనాథలను, పేషెంట్లను ఆదుకుంటున్న మహోన్నత వ్యక్తిత్వం కలిగిన రవిచంద్ర మరెన్నో ఉన్నత పదవులు పొందుతూ ప్రజా జీవితంలో పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు తమ్మడపల్లి కుమార్, మలిశెట్టి శోభన్, గంజి రాజేందర్ రెడ్డి, చిన్నాల కట్టయ్య, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, దీకొండ వెంకన్న, బేతమల్ల చంద్రయ్య, జిల్లా దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొట్టం రాము, కొలిపాక నారాయణ, బొబ్బిలి మహేందర్ రెడ్డి, గండు నాగన్న, బూర రజినీకాంత్, పెండ్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు. కాగా రవిచంద్ర బర్త్ డేను పురస్కరించుకొని ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి ఆధ్వర్యంలో వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, గోపందాస్ కృష్ణ, బూర ఇస్తారి, గుజ్జునూరి శ్రీకాంత్ లు వేర్వేరుగా గ్రామంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చిన్ననాగారంలో ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కసరబోయిన విజయ్ యాదవ్, మద్దెల సుధాకర్, ఒడపెల్లి కొండయ్య, యాకూబ్, భద్రయ్య, కోమటిపల్లిలో చిర్రగోని యాకమూర్తి, మద్దెల భిక్షపతి, నీలం యాకయ్య, అయ్యగారిపల్లిలో ఉప సర్పంచ్ కొంతం జ్యోతి వెంకన్న, మాజీ సర్పంచ్ మామిడి శోభన్ బాబు, మాజీ ఎంపీటీసీ మంజుల మంగ్యా నాయక్ వార్డు సభ్యులు భవాని కిరణ్, బొల్లు సంపత్, బొర్ర శీను మార్క యాకన్న, చిన్నముప్పారంలో వద్దిరాజు అఖిల్ సమక్షంలో జరిగిన సంబరాలలో సర్పంచ్ రాయలి భవాని శేఖర్, ఉప సర్పంచ్ మల్లం ఐలయ్య, కారుపోతుల సుమన్ గౌడ్ , గొల్లపల్లి సురేందర్, రాయిలి గంగాధర్, ఎల్లబోయిన కనకయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గుండా వెంకన్న, లక్ష్మీ ్మపురం గ్రామంలో మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి, కిరణ్ గౌడ్, ముత్యాల యాకయ్య, బాణాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## విద్యార్థికి ఉపాధ్యాయు బహుమతి

*నెల్లికుదురు, జనవరి 24,ప్రభాత వా*

జాతీయఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం నిర్వహించిన ప్రతిభ పోటీలలోజిల్లా స్థాయిలో గెలుపొందిన



ఆదర్శ పాఠశాల9వ తరగతి విద్యార్థి సింగరందీక్షి త్ కిశనివారం పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావ్ ఆధ్వర్యంలోబహుమతిని అందజేశారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూజాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ప్రతిభ పోటీలలో మండల స్థాయిలో ప్రథమ బహుమతి గెలుచుకొని జిల్లా స్థాయికి ఎంపికై జిల్లా స్థాయిలో కూడా ప్రథమ బహుమతి గెలుచుకున్నందుకు, పాఠశాల పేరును జిల్లా స్థాయికి చేర్చినందుకు విద్యార్థి దీక్షి త్ ను ప్రశంసించారు.ప్రతి విద్యార్థి ఇలాగే ప్రతి పోటీలో పాల్గొని విజయాన్ని సాధించాలని విద్యార్థులు అందరికీ దీక్షి త్ ఆదర్శంగా నిలుస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంనవీన్ కుమార్,యుగేందర్, రామ నరసయ్య యాకాంబరం,కుటుంబరావు, చంద్రు నాయక్,లక్ష ్మణ్ సింగ్,పి ఈ టి కొమురయ్య,షహనాజ్,అంజుమ్ సుల్తానా తదితరులు ఉన్నారు.

## మున్నూరుకాపుల ఆణిముత్యం రవిచంద్ర

### ఎంపి వద్దిరాజు రవిచంద్ర జన్మధిన వేడుక

*నెల్లికుదురు,జనవరి 24,ప్రభాతవార్త*

జిల్లా మున్నూరుకాపుల ఆణిముత్యం ఎంపి వద్దిరాజు రవిచంద్ర అని మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు యాసం రమేష్,మండల అధ్యక్షులు సలుగు హన్మంతు అన్నారు.జనవరి 24 ఎంపి వద్దిరాజు రవిచంద్ర జన్మధినంను పురష్కరించుకుని మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో కేక్‌ను కట్‌చేసి ఘనంగా జన్మధిన వేడుకను నిర్వహించి,స్వీట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు ప్రజాప్రతినిధులు పులి వెంకన్న, బండి శ్రీనివాస్, యాసం సంధ్యరమేష్ రాయిలి భవాణిశేఖర్, చెన్నం నాగేశ్వర్‌రావు,కొక్కు జగ్జీవన్,ఏలేందర్,కనుకం క్రిష్ణ,దొడ్ల తిరుపతి,ఆది చంద్ నాయకులు రాయిలి ఉప్పలయ్య,పాశం రమేష్,మద్ది వెంకటేశ్వర్లు,వద్ది ముత్తయ్య,గడ్డల సోమయ్య,కడారి వెంకటరమణ,సలుగు వీరేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

### రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు కృషి...

### రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకటి శ్రీహరి.

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి.

*ఇనుగుర్తి, జనవరి 24, ప్రభాతవా*

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి వాకాటి శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెం నరేందర్ రెడ్డి లు అన్నారు శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రభుత్వ చీఫ్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రనాయక్, లతో కలిసి మాట్లాడుతూ గత ప్రభుత్వ పదేళ్ల అహంకారాన్ని పది రోజుల్లో దించిన ఘనత పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ ప్రజలదని అన్నారుప్రజా ప్రభుత్వానికి మరింత బలం పెరగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలనీ కార్యకర్తలకు సూచించారు. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు ఉన్నట్లే... పార్టీలో కూడా ఉంటాయని, వాటిని సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలన్నారు. సర్పంచ్ నుంచి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగామని, మీరు కూడా ఈ స్థాయి నుంచి ఏ స్థాయి కైనా వెళ్ళవచ్చు అన్నారు.మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ హయాంలో అప్పుల రాష్ట్రంగా మార్చారు. నెలనెలకు అప్పులు కట్టడమే సరిపోతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థను గాడి పెడుతున్నారని,గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకు కూడా అపాయింట్మెంట్ దొరకకపోయేదని, ఇప్పుడు సామాన్యులకు కూడా సీఎం అప్పాయింట్మెంట్ దొరుకుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీకి కృషి చేస్తామని అన్నారు. తొర్రూర్ పట్టణ కేంద్రంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఫైర్ స్టేషన్ ఎస్ టి ఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని,మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకోవాలన్నారు.అనంతరం : పాలకుర్తి నియోజకవర్గంలో మినీ స్టేడియం మంజూరు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వినతిపత్రం అందించారు. దీంతో మంత్రి స్పందించి మినీ స్టేడియం మంజూరు చేస్తానని సానుకూలంగా స్పందించారు. మంత్రి స్పందించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# మొక్కజొన్న కొనుగోలు నిర్వాహకుడి పై అట్రాసిటి కేసు నమోదు చేయాలి : తుడుందెబ్బ

*కొత్తగూడ జనవరి 24 ప్రభాత వార్త :*

ఆదివాసీ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన మొక్కజొన్నలను దోపిడీ కి పలుపాడిన కొనుగోలు నిర్వాహకుడు పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు పూణెం సందీప్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ కొత్తగూడ మండలం లోని పోగుళ్ల పల్లి లో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం గంగారం మండలంలో ఆదివాసీ రైతులకు ఇబ్బందిగా ఉండడంతో మండల కేంద్రంలో ఉన్న రైతుల కోసం మర్రిగూడెం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఇటీవల ప్రభుత్వం మర్రిగూడెంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పెద్ద ఎల్లపురం గ్రామానికి చెందిన గుండాగని శ్రీను మొక్కలు కొనుగోలు చేసే బాధ్యతలు తీసుకున్నారు.దళరుల చేతిలో మోసపోకుండా రైతులు ప్రభుత్వం



ప్రకటించే మద్దతు ధర తో రైతులకు న్యాయం జరుగుతుంది అని భావించిన రైతులు కొనుగోలు కేంద్రంలో భారీగా మొక్కలు పోశారు. గంగ్నార మండలం మర్రిగూడెం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సాంకేతిక లోపంతో పెద్ద ఎల్లపురం గ్రామానికి చెందిన గుండగని శ్రీను తన గ్రామానికి కొనుగోలు కేంద్రాన్ని తరలించుకోవడం జరిగిందని, కొనుగోలు కేంద్రంలో మొక్కలు పోసిన ఆదివాసీ రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మొక్కల కాంట తూకం లో రైతుల వివరాలు ఆన్లైన్ చేసే విషయంలో గోల్ మాల్ చేసి రైతులను మోసం చేసి తన పేరు మీద మొక్కలు వేసుకొని మోసానికి పాల్పడిన సదరు మొక్క జొన్న కొనుగోలు నిర్వాహకుడిపై ఎస్సి , ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్య తీసుకొని శ్నిక్షచాలని అన్నారు. కొనుగోలు నిర్వాహకుడి చేతిలో మోసపోయిన ఆదివాసీ రైతులకు న్యాయం చేయాలనీ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంత హక్కులు చట్టలకు విఘతం కలిగించడమే కాకుండా కొందరు గిరిజనేతరులు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆదివాసీలను అడ్డంగా దోచుకుంటున్నారు. దళరులను నమ్మి మోస పోకూడదు అని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో మొక్కలు పోస్తే ఇక్కడ కూడా మోసం చేస్తే ఇక ఆదివాసీలకు రక్షణ ఎలా అని అసలు ఏజెన్సీ ప్రాంతంలో అధికారుల పర్యవేక్షణ ఉన్నట్టా.. లేనట్టా.. అని ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో విధులు నిర్వహించే అధికారులు తు తు మంత్రంగా వ్యవహరించడం వల్లే వ్యాపారులు మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం భవిష్యత్తులో నిర్వహించె సంక్షేమ కార్యక్రమాల నిర్వహణలో గిరిజనేతరులకు కాకుండా ఆదివాసీ నిరుద్యోగ యువకులకు అవకాశం కల్పించాలి అని అన్నారు. ఏజెన్సీ ఏరియా లో ఇటువంటి మోసాలు మళ్ళీ మళ్ళీ పునరావృతం కాకుండా ఆదివాసీలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నాం: ఎం ఈ వో

*కొత్తగూడ, జనవరి 24, ప్రభాత వార్త*

మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంపై అసత్య ప్రచారాన్ని ఖండిస్తున్నామని ఎం ఈ వో గుమ్మడి లక్ష్మి ్మ నారాయణ అన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో ల అప్డేషన్ లిస్టు వరుస క్రమంలో లేవనే సాకుతో వాట్సాప్ గ్రూపుల్లో ఓ మీడియా పనికట్టుకొని వైరల్ చేయడం సరికాదని, విద్యా వ్యవస్థలో సమస్యలు గుర్తించి విద్యా వ్యవస్థకు సంహకరించాల్సి!!నమీడియా ఇలా పనికట్టుకొని!!!సివిల్ లిస్టు సరిగా లేదని కావాలని వైరల్ చేయడం, బెదిరింపులకు పాల్పడడటం సరైంది కాదన్నారు.కొత్తగూడ ఓ యూట్యూబ్ ఛానల్ విలేకరి ఎం ఆర్ సి కొత్తగూడ కార్యాలయానికి శుక్రవారం ఈ నెల 23 మధ్యాహ్నం!!వచ్చారు. గిరిజన పాఠశాలల యొక్క అమ్మ ఆదర్శ కమిటీ పనుల వివరాలు కావాలని అడగగా తమ వద్ద లేదని, గిరిజన ఇంజనీరింగ్ శాఖ వద్ద ఉంటాయని చెప్పడం జరిగిందన్నారు. అదేపనిగా ఎం ఆర్సీ కార్యాలయంలో ఎం ఈ వో ల సివిల్ లిస్టు అప్డేట్ కాలేదని గుర్తు చేశారు. దానికి స్పందించి గత ఎం ఈ వో అసంపూర్తిగా ఉంచారని, వెంటనే చేస్తానని చెప్పినప్పటికీ మార్పు చేసుకొనే సమయం కూడా ఇవ్వకుండా, ఓ మీడియా విలేకరి కనీసం అధికారి అనుమతి లేకుండా ఫోటో తీసుకొని, వాట్సాప్ గ్రూపులో వైరల్ చేయడం ఖండిస్తున్నామని అన్నారు. మండలంలోని విద్యా వ్యవస్థకు గుండె కాయలాంటి విద్యా శాఖ కార్యాలయానికి కావాలని అపకీర్తి తేవడం సరికాదని గుమ్మడి లక్ష్మీ ్మనారాయణ తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్సీ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్ సరిత, సీఆర్పీలు ఉపేందర్, వెంకన్న, అశోక్, మెసెంజర్ రమేష్ పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం......

### 23 కోట్లతో 51 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణం...

### 60 కోట్లతో నూతన ప్రభుత్వ గురుకుల పాలిటెక్నిక్ కళాశాల భవన మరియు వసతి గృహముల నిర్మాణానికి శంకుస్థాపనలు......

*కేసముద్రం జనవరి 24 ప్రభాత వార్త.....*

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన మరియు శిలాఫలకాల స్థాపన లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి రాష్ట్ర రవాణా సంస్థ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.... మంత్రి వాకటి శ్రీహరి... పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్.. మహబూబాబాద్



ఎమ్మెల్యే మురళి నాయక్... రాష్ట్ర రోడ్స్ అండ్ బిల్డింగ్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్.... రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి... మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు చేశారు. అనంతరం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని దేశమంతా తెలంగాణ వైపు చూసేలా సమ్మక్క సారక్క జాతరను ఘనంగా నిర్వహిస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని అన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో 151 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల ను ప్రారంభించామని రోడ్లు డ్రైనేజీలు పాలిటెక్నిక్ కాలేజ్.. సేవాలాల్ సంత్ బంజారా భవన నిర్మాణం.. గీత కార్మికులకు 53 లక్షల విలువైన రక్షణ కవచాలు పంపిణీ... ఇందిరమ్మ ఇల్లు సన్న బియ్యం పంపిణీ ఉచిత కరెంటు రేషన్ కార్డులు కేసముద్రం మహిళా సంఘాలకు రెండు బస్సులు ఇస్తున్నామని మహిళలకు .ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అని అన్నారు. గత ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని అప్పులు కుప్పలుగా మార్చారని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎంపీ ఎమ్మెల్యేను సర్పంచులను అధిక మెజారిటీతో గెలిపించారని . ముందు జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్. ఎస్పీ డాక్టర్ శబరీష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట సంజీవరెడ్డి అల్లం నాగేశ్వరరావు అంబటి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బహుమతులు అందజేత

*కొత్తగూడ జనవరి 24 ప్రభాతవార్త*

జాతీయ బాలికల దినోత్సవం లో భాగంగా స్థానిక మండల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బంగారి ఆదిలక్ష్మి ్మ అధ్యక్షతన అన్ని రంగాలలో ప్రతిభను కనబరిచిన ఉత్తమ విద్యార్థినిలకు సోషల్ యాక్టివిస్ట్ డాక్టర్ వాసం వీరస్వామి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీత రేగ పాపయ్య ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మొదటి బహుమతి ఏ రుచిత, ద్వితీయ బహుమతి బి శ్రావణి, తృతీయ బహుమతి బి సింధులు పొందగా వారిని సన్మానించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల కార్యదర్శి బి మంగీలాల్, టీచర్స్ రజిత,బి నారాయణ, కే వీరస్వామి, టి శ్రీలత, బి సక్కుబాయి, పి శ్రీలత, ఎం స్వప్న, బి అనసూయ, పి రమాదేవి పాల్గొన్నారు.






## టిఎస్సిపిఎస్ఈయు కార్యవర్గ ఎన్నిక

*గూడూరు, జనవరి 24, ప్రభాతవార్త*

రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉద్యోగుల సంఘం ( టి ఎస్ సి పి ఎస్ ఈ యు ) గూడూరు మండల కమిటీ నూతన కార్యవర్గ ఎన్నిక





శనివారం నిర్వహించారు.మండల అధ్యక్షులుగా గజ్జి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా మంచోజు మనోహర్, కోశాధికారిగా కొలువుల రాము, అలాగే జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా బత్తుల శ్రీనివాస్ గార్లను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన టీఎస్ సీపీఎస్ఈయు రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ రవిచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు.సిపిఎస్ విధానం వల్ల ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం చేకూరుతుందని అన్నారు. పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగముణి, కోశాధికారి నాగరాజు, మండల బాధ్యులు ఈక ఆదినారాయణ,దబ్బకట్ల రమేష్,మానకొండ రమేష్, నీలం రమేష్,కన్న వెంకన్న ఆనంద్ ,రాజ్ కుమార్, విజయ, యమున,పద్మ,సంధ్య పాల్గొన్నారు.

## ఏటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*కొత్తగూడ, జనవరి 24, ప్రభాతవార్త*

జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరణ



చేశారు. అనంతరం శ్రీ మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు 3రోజులు సెలవులు మంజూరు చేయాలనీ కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ అధికారులకు ఫైల్ పంపుతామని హామీ ఇచ్చారన్నారు . ఈ కార్యక్రమంలో టి ఎస్ ఏ టి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కుర్సం అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి మోకాళ్ళ రామచంద్రు, వాసం నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన భిక్షమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్జి, ల్లా కార్యదర్శిలు కుంజ లక్ష్మి ్మనారాయణ,గట్టి సమ్మయ్య, చుంచ రవీంద్ర మండల నాయకులు గీతపల్లి కృష్ణ, కాబ్బకుల వెంకన్న, జబ్బ వీరాస్వామి, చుంచ మహేందర్, కల్తీ రమేష్ పాల్గొన్నారు.

## కేజీబీవీలో బాలికల దినోత్సవం వివిధ పోటీలు నిర్వహన

*కారేపల్లి జనవరి 24 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కారేపల్లి లో జాతీయ బాలికల దినోత్సవం నో బ్యాక్ డే కార్యక్రమాన్ని ప్రత్యేక అధికారిని ఝాన్సీ సౌజన్య ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖనం ఉపన్యాసం నృత్యం నాటికలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొన్నారుఈ సందర్భంగా స్పెషల్ అధికారి ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ "అమ్మాయి చదివితే ఆ కుటుంబమే కాదు, దేశమే వెలుగుతుంది.

# మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డులు కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి

**-కాంగ్రెస్ నాయకులకు దిశానిర్దేశం చేసిన**

**-మంత్రి పొన్నం ప్రభాకర్, వేం నరేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగబోయే మున్సిపల్ ఎన్నికల్లో మహబూబాబాద్ మున్సిపాలిటిలో మొత్తం 36వార్డులు కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకోవాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలు అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ముందుగా స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద పౌంటేన్‌ను ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని బాలాజి గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉమమురళినాయక్



అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలందరు కాంగ్రెస్ వైపే ఉన్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటడం ఖాయం అన్నారు. గత పదేండ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని అభివృద్ధిని అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే చేసి చూపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేయాలని నాయకులకు సూచించారు. వామపక్ష పార్టీలు బలంగా ఉన్న వద్ద వారికి సహకరించాలని, మనకు బలం ఉన్న వార్డుల్లో వారు అండగా నిలువాలని కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని నామినేటేడ్ పోస్టులు ఉన్నాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, నెహ్రూనాయక్, వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ముమ్మడమ్మ కథనం పై కదిలిన పురావస్తు శాఖ

**వార్త కథనం పై ఎఫెక్ట్**

వరంగల్ సిటి జనవరి24 ప్రభాతవార్త



ఓరుగల్లు కాకతీయుల చరిత్ర లో తన కట్టు పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న వారు రాణి రుద్రమ దేవి.వారి కాలంలో అనేక దేవాలయాలు పూజలతో గొప్పగా కీర్తించపడ్డాయి. రాణిరుద్రమ దేవి పెద్ద కూతురు ముమ్ముడమ్మ నెలకొల్పిన దేవాలయాలు, ముమ్మునూరు నేటి మామునూరు ప్రాంతం పై వార్త జాతీయ దినపత్రిక లో వెలువడిన కథనంపై వరంగల్ పురావస్తు శాఖ అధికారి ఎడి బుజ్జి స్పందించారు.మామునూరు ప్రాంతం లో ముమ్ముడమ్మ నిర్మించినట్టు గా చెప్పుతున్న దేవాలయాన్ని శనివారం సందర్శించారు.ఆ దేవాలయ నిర్మాణ కట్టడాలను ఆమె క్షుణంగా పరిశీలించారు.తప్ప కుండా పై అధికారుల కు ఈ దేవాలయ ఆనవాళ్ల కు సంబంధించిన పూర్తి వివరాలు పై అధికారుల కు తెలియపరుస్తానని తెలిపారు.అలాగే గ్రామ మాజీ సర్పంచ్ ఎర్ర విజయ్ కుమార్,గ్రా పెద్దలు ఈదురు వీక్టర్,జమీరుద్దిన్ గతం లో జరిగిన పూర్తి వివరాల ను వరంగల్ పురవాస్తు శాఖ ఎడి కి వివరించారు. గ్రామంలో ఉన్న మరి కొన్ని కాకతీయుల కాలం నాటి ఎల్లమ్మ గుడి,నాగమ్మ,కోట గండి వద్ద పాదాలు దేవాలయాల గురించి వివరించారు.స్పందించిన ఎడి వీటన్నీటి పై త్వరలో పై అధికారుల కు వినతిపత్రం అందజేసి తదుపరి కార్యాచరణ వెల్లడిస్తానని అన్నారు.

## మత్తుకు దూరం..ఫిట్‌నెస్‌కు దగ్గర

**-యువతకు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ పిలుపు**

**-భూపాలపల్లిలో 'ఛాంపియన్ జిమ్' ప్రారంభం**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఛాంపియన్ జిమ్ సెంటర్‌ను ప్రారంభించిన జిల్లా అడిషనల్ ఎస్పీజయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన ఛాంపియన్ జిమ్ సెంటర్‌ను జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జిల్లా యువత ముఖ్యంగా విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసు కోవాలని సూచించారు. శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవడంలో వ్యాయామానికి కీలక పాత్ర ఉందని, క్రీడలు, ఫిట్‌నెస్ ద్వారా యువత సరైన దిశలో ముందుకు సాగుతుందని తెలిపారు. ఇలాంటి జిమ్ సెంటర్లు యువతను సానుకూల మార్గంలో నడిపించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. అలాగే పోలీస్ నోటిఫికేషన్‌లు విడుదలవుతున్న నేపథ్యంలో పోలీస్ ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న అభ్యర్థులకు జిమ్, క్రీడల ద్వారా శారీరకంగా మరియు మానసికంగా సిద్ధమవడం ఎంతో ఉపయోగకరమని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

## రైతుల శ్రమ తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం

**-రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

**-భూపాలపల్లిలో 50% రాయితీపై వ్యవసాయ యంత్రాల పంపిణీ**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం–202526 కింద 50 శాతం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.శనివారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపు రావు, ఉద్యాన అధికారి సునీల్ తో కలిసి లబ్ధిదారులైన రైతులకు 66 లక్షల విలువ గల వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ద్వారా రైతులపై శ్రమ భారం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని, అందుకే రాయితీలతో ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డివిజన్ ఏడీఏ ఎన్. రమేష్, మహాదేవపూర్ డివిజన్ ఏడీఏ శ్రీపాల్, జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, రైతులు, యంత్ర పరికరాల సరఫరాదారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ

కాటారం, జనవరి 24, ప్రభాతవార్త

కాటారం మండలం దంతాలపల్లి గ్రామంలో కోడపాక ప్రేమలత, కాటారం గ్రామంలో కోడెల సదానందం, కడారి సమ్మయ్య, బూడిద పల్లి గ్రామంలో సెనిగరం లింగమ్మలు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. వారివెంట నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ప్రతాపగిరి సర్పంచ్ వూర వెంకటేశ్వరరావు, గాలి సడవలి, అధికార ప్రతినిధి జక్కు శ్రావణ్, నరివెద్ది శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మున్వర్, మానేం రాజబాబు, వంగల రాజేంద్రాచారి, కుమ్మరి అశోక్, ఆత్మూరి బాలరాజు, గాజుల.విక్రమ్, కామిడీ ప్రమోద్, మంతెన అర్చన సమ్మయ్య, జనగం సడవలీ, జిముడా వంశి నాయకులు చెన్నూరి అశోక్, నడిపల్లి శంకర్ రావు, గుర్రాల రాజబాబు, సదానందం, అంకుష్, వినయ్, మంతెన మహేష్ ,రమేష్, రాజు, వార్డ్ మెంబెర్ మంతెన టోని, కొడుపాక దేవేందర్, గ్రామంలో పాల్గొన్నారు.



## బంజారా బిడ్డ విద్యారంగంలో అరుదైన వజ్రం

**-నీట్ సూపర్ స్పెషాలిటీలో బోర్లగూడెం కుర్రాడి సత్తా**

**-ఆల్ ఇండియా 168వ ర్యాంకు సాధించిన హట్కర్ వినాయక్**

మహముత్తారం, జనవరి 24, ప్రభాతవార్త



నీట్ సూపర్ స్పెషాలిటీ 2025 పరీక్షలో మెరిసిన ఆణిముత్యంమహాముత్తారం మండలం బోర్లగూడెం గ్రామానికి చెందిన హట్కర్ వినాయక్ ఆల్ ఇండియా నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షలో జాతీయస్థాయిలో 168 ర్యాంకు సాధించాడు. బోర్లగూడెం గ్రామానికి చెందిన హట్కర్ సమ్మయ్య శారద ఉపాధ్యాయులు వీరి చిన్న కుమారుడు హట్కర్ వినాయక్ 2020లో ఎంబిబిఎస్ గౌట్ మెడికల్ కాలేజి నిజామాబాదులో పూర్తి చేశాడు. 2025లో ఎండి పీడియాట్రిక్ లో రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడలో పూర్తిచేసి ఆలిండియా నీట్ సూపర్ స్పెషాలిటీ 2025లో నిర్వహించిన పరీక్షలలో 168 ర్యాంకు సాధించి శభాష్ అనిపించుకున్నాడు. తనతో పాటు తన భార్య అయిన లక్ష్మీ ౖ సౌజన్య కూడా ఎండి జనరల్ మెడిసిన్ పూర్తి చేసి నీట్ సూపర్ స్పెషాలిటీ పరీక్షలలో 1981 ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. వీరిని బోర్లగూడెం గ్రామస్తులు, మన బంజారా సంఘ పెద్దలు మారుమూల ప్రాంతంలో పుట్టి పెరిగిన జాతిలో పుట్టిన వజ్రంలా కొనియాడారు. వీరిని విద్యావేత్తలు, బంజారా సంఘ నాయకులు ఆలిండియా లెవల్లో విజయం సాధించి తల్లిదండ్రులకు బోర్లగూడెం గ్రామానికి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు కీర్తి తీసుకొచ్చారని పలువురు అభినందించారు.

## విద్యార్థులే దేశానికి భవిష్యత్తు

**-దాతల షహకారంతో విద్యాభివృద్ధి సాధ్యం**

**-మండల విద్యాధకారి పురుషోత్తం రెడ్డి**

**-బొమ్మాపూర్ పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ**

**-ఉప సర్పంచ్ సురేందర్ రెడ్డి ఉదారత**

మహదేవపూర్, జనవరి 24, ప్రభాతవార్త




మహాదేవపూర్ మండలం మండల బొమ్మాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బొమ్మపూర్ ఉపసర్పంచ్ వెన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, ఆర్థిక సహాయంతో టీషర్ట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ చీర్ల చంద్రశేఖర్ రెడ్డి సురేందర్ రెడ్డిని అభినందించారు. మహాదేవపూర్ మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ..సురేందర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని, దాతలు మరింత మంది ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు మడక మధు మాట్లాడుతూ..విద్యార్థులే దేశానికి భవిష్యత్తు వారి అభివృద్ధికి, కృషి చేస్తామని ముందుకు వచ్చిన సురేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జనరల్ సెక్రటరీ సారంగపాణి, స్టేట్ కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు నిరంజన్, గ్రామ పెద్దలు మడక బాపు రెడ్డి, దేవేందర్, పృథ్వీ, సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాతలను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటాం

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త :



ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ కు నీటిని విడుదల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పంపుల వద్ద ప్రత్యేక పూజలు చేసి గోదావరి జలాలను స్వాగతం పలికిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... చొప్పదండి నియోజకవర్గం లోని రైతులకు ఏ కష్టం రాకుండా కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని. నియోజకవర్గంలోని చివరి మడి వరకు సాగును అందించి పంటలు ఎండిపోకుండా కాపాడుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు రైతులు కోరకముందే వారి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని జనవరి మాసంలోనే సాగునీటిని విడుదల చేయించినట్లు తెలిపారు గత బిఆర్ఎస్ పాలనలో పంటలకు నీళ్లు అందించాలని ధర్నాలు రాస్తారోకోలు చేస్తే అక్రమ కేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్టు చేశారని గుర్తు చేశారు రైతులకు నీళ్లు ఇవ్వకుండా అరి గోస పెట్టరని మార్చి నెల కంటే ముందే నీళ్లు విడుదల చేసిన పరిస్థితి ఆనాడు లేదని ఎద్దేవా చేశారు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రెండేళ్లలో జనవరి మాసంలోనే ముందస్తుగా నీటిని విడుదల చేయించినట్లు తెలిపారు చొప్పదండి నియోజకవర్గం నీ వాటర్ హబ్ గా మార్చుతమని స్పష్టం చేశారు నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటామన్నారు ఇప్పటికే 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు రానున్న రోజుల్లో 20 కోట్లు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు సంబంధి త భూ సెకరణ పనులు చేయించి నిర్వాసితులకు పరిహారం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి నారాయణపూర్ రిజర్వాయర్కు జలాలను విడుదల చేయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తిరుమలరావు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ముద్దం నగేష్, దీకొండ బాబా లక్షి ్మ మధు, ఎడవెల్లి శశిధర్ రెడ్డి, వేముల భాస్కర్, పడాల రాజన్న, రెండ్ల శ్రీనివాస్, బారరాజూ ప్రభాకర్ రెడ్డి, బాస వేణి శ్రీనివాస్, బీర్ల ఆనంద్, తిరుపతి, దుబ్బాసి బుచ్చయ్య, సాగి అజయ్ రావు, బూర్గు గంగన్న, రోమాల రమేష్, రైతులు పాల్గొన్నారు

## గర్భిణీలు సాధారణ ప్రసవాల వైపు దృష్టి సారించాలి

మల్యాల/ ప్రభాతవార్త

ప్రతి గర్భిణీ స్త్రీ సాధారణ ప్రసవాల వైపు దృష్టి సారించాలని ఇందుకు ఆరోగ్యకరమైన జీవనశైలితో పాటు సమయానికి వైద్య పరీక్షలు, సరైన పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవడం వల్ల సాధ్యమవుతుందని జగిత్యాల డిప్యూటీ డిఎంహెచ్ఓ, ప్రోగ్రాం అధికారి ఎం,జైపాల్ రెడ్డి అన్నారు, శనివారం మల్యాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఏ ఎం సి శిబిరాన్ని పరిశీలించారు, గర్భిణీలు సాధారణ ప్రసవలకు ప్రాధాన్యతఇవ్వాలని, ఈ అంశంపై ఆసుపత్రికి వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ కి అవగాహన కల్పించాలన్నారు, గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య పరమైన విద్యా సూచనల తోపాటు హిమోగ్లోబిన్, బిపి ,బరువు ఇతర పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు, కార్యక్రమంలో మల్యాల వైద్యాధికారి మోనిక తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు



## భీమారం మండలానికి తక్షణమే ఎమ్మార్సీ ఏర్పాటు చేయాలి

### పాఠశాలలను భీమారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోకి కేటాయించాలని టీఆర్టీఎఫ్ వినతి

భీమారం, ప్రభాతవార్త :



కొత్తగా ఏర్పాటైన భీమారం మండలానికి ఇప్పటివరకు మండల వనరుల కేంద్రం ఏర్పాటు కాకపోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిఆర్టిఎఫ్ భీమారం మండల కమిటీ మండల విద్యాధికారి మధుసూదన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. భీమారం మండలం కొత్తగా ఏర్పాటు కావడంతో ప్రభుత్వం మండల విద్యాధికారి పోస్టును మంజూరు చేసిందని, అయితే అత్యంత కీలకమైన మండల వనరుల కేంద్రం, అందుకు అవసరమైన సిబ్బందిని ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని నేతలు తెలిపారు. ఎంఆర్సి లేకపోవడం వల్ల భీమారం మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రతి చిన్న పనికీ పాత మండలం మేడిపల్లిలోని వెళ్లాల్సి వస్తోందని, దీంతో సమయం, ధనం వృథా అవడమే కాకుండా మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఎంఆర్సి లేనందున ఎంఈఓ ను ఎక్కడ కలవాలి అన్న స్పష్టత లేక ఉపాధ్యాయులు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భీమారం మండలానికి తక్షణమే ప్రత్యేక ఎంఆర్సి ఏర్పాటు చేసి, అవసరమైన అర్హత గల సిబ్బందిని నియమించాలని కోరుతున్నామన్నారు. భీమారం మండలంలోని కొన్ని ప్రాథమిక పాఠశాలలు ఇప్పటికీ పాత మండలం మేడిపల్లి పరిధిలోని స్కూల్ కాంప్లెక్స్లకు అనుసంధానమై ఉండడం వల్ల ఉపాధ్యాయులు ట్రైనింగులు, జీతభత్యాలు, రిపోర్టుల సమర్పణ తదితర అంశాల్లో నిరక్ష్యాన్లికి గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకొని భీమారం మండలంలోని అన్ని పాఠశాలలను భీమారం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోకి కేటాయించి ఉపాధ్యాయుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎంఈఓ కు విజ్ఞప్తి చేశామన్నారు.

## జంతు శాస్త్ర విభాగంలోని జాతీయ సదస్సు పోస్టర్ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో మార్చి 24 – 25 తెదీలల్లో రెండురోజుల జాతీయ సదస్స ౼అడ్వాన్స్స్ ఇన్ లైఫ్ సైన్సెస్ : ప్రెసెంట్ అండ్ ఫ్యూచర్ అనే అంశంపై నిర్వహిస్తునట్టు డైరెక్టర్ ఆచార్య వై.వెంకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన గోడపత్రిక ను శుక్రవారం సాయంత్రం వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం సమక్షంలో విడుదల చేశారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగ ఆచార్యులు ఆచార్య మామిడాల ఇస్తారి, ఆచార్య ఈసంనారాయణ, కన్వీనర్ ఆచార్య జి.షమిత ఉన్నారు.

## కేయూ మహిళల క్రికెట్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త :



ఈనెల 26వ తేది నుంచి ఫిబ్రవరి 2ల మధ్య చెన్నైలోని అన్నా యూనివర్సిటీ లో జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ (మహిళా) టీం ను ఎంపిక చేసినట్టు, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కేయూ ఇంటర్ కాలేజ్ టైక్వాండో జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీలో ఇంటర్ కాలేజ్ తైక్వాండో సెలెక్షన్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ప్రొఫెసర్ వెంకయ్య హాజరై మాట్లాడుతూ విద్యార్థులు కృషితో యూనివర్సిటీకి మెడల్స్ సాధించి గౌరవం తీసుకురావాలని సూచించారు.

## కేయూ మహిళ ఇంజనీరింగ్ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 24 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్వ విద్యార్థుల సమావేశాన్ని శనివారం ఘనంగా ప్రిన్సిపల్ ఆచార్య భిక్షాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రమ్ మాట్లాడుతూ ఈ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ముందుగా ఏర్పాటు చేస్తున్న తరుణంలో అందులో ఒక ముఖ్య పాత్రధారుడనైనందుకు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 24:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విధులు నిర్వహిస్తూ పనిలో ఎంతో నిబద్ధతతో వృత్తి నైపుణ్యత చూపుతూ అంకిత భావంతో పని చేస్తున్న ఏడుగురిని ఉత్తమ ఉద్యోగులుగా, ఉత్తమ అధికారిగా, ఉత్తమ సింగరేనియన్ గా సత్కరించుటకు ఎంపిక చేయడం జరిగిందని ఏరియా డిజిఎం (పర్సనల్ ) సలగల రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ఏరియాఉత్తమ అధికారిగా జే. వీరభద్రుడు ( ప్రాజెక్ట్ ఇంజినీర్, పికేఓసి,) ఉత్తమ సింగరేణియన్ గా కునుసోత్ బాబూలాల్( ఈపి ఆపరేటర్, పికేఓసి), స్పెషల్ అవార్డ్ (ఉత్తమ అధికారి) డి రమణారెడ్డి (మేనేజర్ ఆపరేషన్స్) స్పెషల్ అవార్డ్ (ఉత్తమ ఉద్యోగి)ఆర్. చంద్రశేఖర్ ( జూనియర్ అకౌంటెంట్, ఫైనాన్స్ విభాగం), ఉత్తమ ఉద్యోగులుగా సంకెల్ల నాగ రాజు ( ఈపి ఆపరేటర్), ఎండి. ఉమర్ (ఫోరెమెన్ ఇంచార్జ్ (ఎలక్ట్రికల్), పీకేఓసి)గాలి శ్రీనివాస్ రావు(రెమెన్ ఇంచార్జ్ (ఎలక్ట్రికల్) డిహెచ్ ),గోగుల కృష్ణం రాజు (అస్పిటెంట్ ఫోరెమెన్( మెకానికల్), కేసియూజి) బండి మురళి మోహన్( కన్వేయర్ ఆపరేటర్), దార జాన్ వెస్లీ (అసిస్టెంట్ స్పోర్ట్స్ సుపర్వైజర్, పర్సనల్ డిపార్ట్మెంట్, జిఎం ఆఫీస్)లు ఎంపికైనట్లు ఈ నెల 26న ఉత్తమ ఉద్యోగులను మణుగూరు ఏరియా భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ ప్రాంగణంలో జరిగే గణతంత్ర దినోత్సవం కార్యక్రమం లో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతులమీదగా ప్రశంసాపత్రాలు, బహుమతులు అందచేసి సత్కరించనున్నట్లు, అలాగే ఉత్తమ సింగరేణియన్, ఉత్తమ అధికారి అవార్డ్ గ్రహీతలను కొత్తగూడెంలో జరిగే ప్రధాన వేడుకల్లో గౌరవ సి అండ్ ఎండ్ డి. కృష్ణ భాస్కర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం, సన్మానం జరుగుతుందని ఆయన తెలిపారు.

## తల్లాడ ఎంపిడిఓ శ్రీధర్‌రాజు బాధ్యతలు స్వీకరణ

తల్లాడ, జనవరి 24, ప్రభాతవార్త



తల్లాడ ఎంపిడిఓగా ఏ. శ్రీధర్‌రాజు శనివారం బాధ్యతలు స్వీకరించారు. గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఎంపిడిఓగా మిట్టకోల చంద్రమౌళి పదవీ విరమణ పొందడంతో ఎంపిఓగా విధులు నిర్వర్తిస్తున్న ఏనుగు సురేష్‌బాబు ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించి పదకొండు నెలల పాటు విధులు నిర్వర్తించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఒకరిద్దరు సిబ్బంది వెకిలిచేష్టలు చేస్తున్న ఎంపిడిఓగా పనిచేసిన సురేష్‌బాబు పాఠశాలలో ఉపాధ్యాయుడి మాదిరిగా విధులు నిర్వర్తించారని స్వల్ప విమర్శల లేకపోలేదు. అయితే గ్రామపంచాయితీ ఎన్నికలను తహశీల్దార్, ఎస్సైతో కలిసి ఎక్కడా ఘర్షణ వాతావరణం లేకుండా శాంతియుతంగా ముగించారని గుర్తింపు కూడా లభించింది. గ్రామపంచాయితీ ఎన్నికలకు సంబంధించి విధుల్లో పాల్గొన్న వారికి వారి సంతకాలను, ఎక్విటెన్స్‌లో సిబ్బందే సంతకాలు చేసి చేతివాటం ప్రదర్శించారని గ్రామపంచాయితీలో పనిచేసే కొంత మంది సిబ్బంది ఆర్డర్లు ఇవ్వకుండా భోజనం పెట్టించి వెట్టిచాకిరి చేయించారని ఎంపిడిఓ కంటే క్రింది స్థాయి ఉద్యోగులు ఈ అక్రమాలకు పాల్పడ్డారని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక మాటలో చెప్పాలంటే మండల పరిషత్ కార్యాలయాన్ని హోటల్‌గా మార్చారని చెప్పవచ్చు. ఇలాంటి ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఎంపిఓగా సుదీర్ఘ కాలం పనిచేసి పదోన్నతిపై ఎంపిడిఓ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌రాజు సౌమ్యుడిగా గుర్తింపు ఉన్నా మండల పరిషత్ కార్యాలయ సిబ్బందిపై పట్టు సాధించాలంటే పనిలేకుండా విధులు నిర్వర్తిస్తున్న వారిపై గతంలో ఫించన్లు డబ్బులు కాజేసి, తిరిగి చెల్లించని వారిపై పట్టు సాధించాల్సిన అవసరం ఉంది. రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడ మండలంలో ఎంపిడిఓగా పనిచేయడం కత్తిమీద సాములాంటిదే. త్వరలో ఎంపిటిసి ఎన్నికలు కూడా జరగనుండగా నూతన ఎంపిడిఓ ముందు ఇంట గెలిచి రచ్చ గెలవడం కోసం మండలంపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉంది.

## గోపాలపేట పశు వైద్య శిబిరం



తల్లాడ, జనవరి 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని గోపాలపేట గ్రామంలో పశు వైద్య శిబిరాన్ని సర్పంచ్ బి. సుధారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి ఎండి. అనాస్ మాట్లాడుతూ గ్రామాల్లో పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు తమ పశువులు శిబిరానికి తీసుకువచ్చి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సూడు కట్టని ఎదకు రాని గర్భకోశ వ్యాధులు ఉన్న పశువులకు చికిత్స అందజేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఉషారాణి, గోపాలమిత్రలు డి. వెంకటేశ్వర్లు, టి.వెంకటేశ్వర్లు, జి. రమేష్, దాసు, లక్ష్మణ్‌రావు, పశువైద్య సిబ్బంది నాగరాజు, వరలక్ష్మి, ఏడుకొండలు పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులర్పించిన నాయకులు

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 24

పల్లి మండలం చిప్పలపల్లి గ్రామం మాజీ ఉపసర్పంచ్ బతిని రాంబాబు నానమ్మ అకాల మరణం చెందారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య. శనివారం నార్కెట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ తో కలిసి ఆమె మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. నివాళులర్పించిన వారిలో చిప్పలపల్లి గ్రామ సర్పంచ్ బండ అంజిరెడ్డి,తుమ్మల గూడెం సర్పంచ్ బాత్క మణెమ్మ మహేష్,చింత శరత్, ముద్దం నరసింహ, చింత పరమేష్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రోడ్డుభద్రత మాసోత్సవాల్లో డ్రైవర్లకు ఘనసన్మానం



జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త :

జనగామ జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు-2026 సందర్భంగా జనగామ డిపోలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రమాద రహితంగా విధులు నిర్వహించిన ముగ్గురు డ్రైవర్లను డిపో సిబ్బంది, జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి శాలువాలతో సన్మానించి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్ వృత్తిలో ఇప్పటివరకు 28సంవత్సరాలపాటు ఒక్క ప్రమాదం కూడా జరగకుండా సక్రమంగా విధులు నిర్వహించిన డ్రైవర్లు సమాజానికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. అలాంటి ప్రమాదరహిత సేవలు అందిస్తున్న డ్రైవర్లలో పన్నీరు గురవయ్య, కిషన్, డి. పలు ఉన్నారని తెలిపారు. ఇందుకు సహకరించిన వారి కుటుంబ సభ్యులకు, అలాగే ఇంట్లో ఎటువంటి ఒత్తిడి చేయకుండా డ్రైవర్లకు మద్దతుగా నిలిచిన కుటుంబాలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఐ చెన్నకేశవులు, ఆర్‌టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి వాలంటీర్ల ఎంపిక

నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 24

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యతా శిబిరానికి వాలంటీర్ల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించినవారు. భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రం పట్నా (జార్ఖండ్ రాష్ట్రం)లోని ఎస్.పీ. జైన్ కాలేజ్ ప్రాంగణంలో ఫిబ్రవరి 16 నుంచి 22 వరకు జరగనున్న జాతీయ సమైక్యతా శిబిరానికి ఉమ్మడి జిల్లా నుంచి అర్హులైన వాలంటీర్లను ఎంపిక చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. వాలంటీర్ల ఎంపికలో భాషా పరిజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను ప్రధాన ప్రమాణాలుగా తీసుకున్నట్లు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. మారం వెంకట రమణారెడ్డి వెల్లడించారు. ఈ ఎంపికలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ కళాశాల పురుషుల విభాగానికి చెందిన పోలే యుగేందర్, ఎంఏ తెలుగు, టి.అనూష సైకాలజీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి, జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కళాశాల ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ ప్రిన్సిపల్ అంజిరెడ్డి, యూనివర్సిటీ అధికారులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు పోలే యుగేందర్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ శిబిరం ద్వారా జాతీయ సమైక్యతతో పాటు సాంస్కృతిక విలువలు మరింత బలోపేతం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్కరూ భక్త రామదాసును ఆదర్శంగా తీసుకోవాలి

నేలకొండపల్లి, జనవరి 24 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ భక్త రామదాసు ఆదర్శంగా తీసుకొని భక్తి భావంతో సమాజానికి సేవ చేయాలని జగ్గయ్యపేట శాసనసభ్యుడు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య ) వెల్లడించారు. శనివారం రాత్రి నేలకొండపల్లి లోని భక్త రామదాసు ధ్యాన మందిరం నందు జరుగుతున్న భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కు భక్త రామదాసు విద్వత్ కళాపీఠం ప్రతినిధులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. భక్త రామదాసు ధ్యాన మందిరం నందు ఆయన ప్రత్యేక పూజలు చేశారు. భక్త రామదాసు ధ్యాన మందిరం ఆవరణలోని భక్త రామదాసు కాంస్య విగ్రహం వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ కు భక్త రామదాసు విద్వత్ కళాపీఠం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి శాలువా కప్పి మేమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. అంతకు ముందు జరిగిన సభలో ముఖ్యఅతిథి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మాట్లాడుతూ భక్త రామదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. తాను చిన్నప్పుడు ఇక్కడ సెలవులకు వచ్చేవాడిని, ఇప్పుడు అతిథిగా వచ్చానన్నారు. భక్త రామదాసు జన్మించిన చోట జన్మించడం నేలకొండపల్లి వాసుల అదృష్టమన్నారు. నేలకొండపల్లి గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా చరిత్ర చెబుతోందన్నారు.

## జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా అవగాహన



నర్మెట, జనవరి 24 ప్రభాతవార్త :

నర్మెట్ట మండలకేంద్రంలోని పీఎం తెలంగాణ ప్రభుత్వం మోడల్ స్కూల్‌లో జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కావ్య శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న బాలికలతో మాట్లాడారు.ఈ సందర్భంగా బాలికలకు విద్య ప్రాముఖ్యత, ఆరోగ్యం, స్వావలంబన, ఆత్మవిశ్వాసం, భద్రత, లక్ష్యసాధన వంటి అంశాలపై విలువైన సూచనలు చేశారు. బాలికలు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. పుష్పకుమారి జిసిడిసి, చైర్మన్ జ్యోష్న, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెజిటేబుల్ డే



బచ్చన్నపేట, జనవరి 24 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలకేంద్రంలో శ్రీ రామకృష్ణ ఉన్నత విద్యాలయంలో నర్సరీ నుండి 2వ తరగతి వరకు గల విద్యార్థులచే వెజిటేబుల్ డేను శనివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరాస్పాండెంట్ కరికే ఊర్మిళ ప్రసాద్‌బాబు, ప్రిన్సిపాల్ నిమ్మ రాంరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుకునే వయసులో కూరగాయలు, ఆకుకూరలే ఆరోగ్యానికి శ్రేష్టమన్నారు. ఈ సందర్భంగా పాలు, గుడ్లు, పలు కూరగాయల వల్ల విటమిన్లు, పౌష్టికాహారంపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గొడుగు శారదా, ముద్రకోల జ్యోతి, ఏళ్ళ స్వప్న, బొమ్మేన మయూరి, నీల శైలజ, పాతకోటి నికిత, గుడ్ల సౌజన్య, బత్తిని అనూష, గర్నపల్లి సుధారాణి, నకటెం స్పందన విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న కర్పూరీ ఠాకూర్ 102వ జయంతి

జనగామ టౌన్, జనవరి 24 ప్రభాతవార్త

:మహనీయులు భారతదేశ ముద్దుబిడ్డ భారతరత్న భీహార్ మాజీ ముఖ్యమంత్రి జననాయక్ కర్పూరి ఠాకూర్ గారి 102వ జయంతి కార్యక్రమం తెలంగాణ క్షౌరవృత్తిదారుల సంఘం ఆద్వర్యంలో విద్యార్థుల సమక్షంలో ఘణంగ నిర్వహించడం జరిగింది టి వి కె ఎస్ రాష్ట్ర ఉపాద్యక్షులు కొత్తపల్లి అభినాష్ మాట్లాడుతూ జననాయక్ కర్పూరి ఠాకూర్ ఒక వెనుకబడిన తరగతి సామాజికవర్గంలో పుట్టి ముఖ్యమంత్రిగా ఎదిగి బహుజనుల కోసం ఎన్నో పోరాటాలు, పథకాలు అందించిన గొప్ప నాయకుడు కర్పూరి ఠాకూర్ గారి జీవితం ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. సోషల్ వాయిస్ ఫౌండేషన్ అద్యక్షులు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జన నాయక్ కర్పూరి ఠాకూర్ భారత రత్న సాధించిన ఒక బహుజన బిడ్డగా బహుజనుల స్ఫూర్తి అని తెలిపాడు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ, తీది ఐక్య వేదిక కన్వీనర్ శుభాష్ తదితరులు పాల్గొన్నారు

## రాయపర్తి మండల కేంద్రంలో సర్పంచ్ గారి ఆధ్వర్యంలో హెల్త్ కంప్

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 24**

రాయపర్తి మండల కేంద్రం లొ ని గర్భిణీ స్త్రీలకు గ్రావిడ్ హోమ్ హాస్పిటల్ వారు రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి వారి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ గారె సాహెంద్ర బిక్షపతి డాక్టర్ రమ్య వందన శెట్టి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు సరియైన భోజనంలో ఆకు కూరలు ప్రోటీన్స్ కల్సియం ఉండేటి వంటి కూరలను తినాలని దానితో పాటు వ్యాయామం చేస్తూ ప్రతి నెల డాక్టర్ ని సంప్రదించాలని సమయానికి మందుల మింగ్గాలని గర్భిణీ స్త్రీలకు చూచనలు చేశారు ఈ కార్యక్రమం లొ కార్యదర్శి వినోద్ ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్ గర్భిణీ స్త్రీలు పాలుగోన్నారు.

## అగ్రంపహాడ్ జాతరకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

**ఆత్మకూరు, ప్రభాత వార్త జనవరి 24**

:పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని మినీ మేడారంగా పేరుగాంచిన అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.బీజేపీ ఆత్మకూరు మండల శాఖ అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, బీజేపీ పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు జాతర ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ, లక్షలాది మంది భక్తులు హాజరయ్యే ఈ మహా జాతరకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. జాతర ప్రాంగణంలో అసంపూర్తిగా నిర్మించిన మరుగుదొడ్లను పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, స్నాన ఘట్టాలు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతులు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## రిపబ్లిక్ డే వేడుకల్లో డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ఫోటో పెట్టాలి....

**భీమదేవరపల్లి: జనవరి 24 (ప్రభాత వార్త**

)రిపబ్లిక్ డే వేడుకలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో పెట్టాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం జరిగినప్పుడే అందరికీ సమాన అవకాశాలు దక్కుతాయని భావించిన వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అన్నారు.సర్వ సత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణ తంత్ర రాజ్యాన్ని నిర్మించాలనే సదుద్దేశంతో2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు శ్రమించి, ఎన్నో నిద్రలేని రోజులు గడిపి భారత రాజ్యాంగాన్ని లిఖించారు. తాను రాసిన రాజ్యాంగ రచనను 1949 నవంబర్ 26న సమర్పించారు. దాన్ని ఆమోదించిన భారత ప్రభుత్వం 1950 జనవరి 26న రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చింది. అప్పటి నుంచి ఆ రోజును రిపబ్లిక్ డే గా జరుపుకుంటున్నాం. కానీ ఈ వేడుకల్లో అంబేద్కర్ చేసిన సేవల గురించి గుర్తు చేసుకోవడం కాదు కదా కనీసం ఆయన ఫొటోను కూడా పెట్టకుండా విస్మరిస్తున్నారని విమర్శ చేశారు. రాజ్యాంగానికి సం బంధంలేని మహనీయుల ఫొటోలు పెట్టి దండలు వేసి దండం పెడుతున్నారు.

సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

## ఎమ్మెల్యే రేవూరి కృషితో భక్తులకు సకల సౌకర్యాలు

**ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 24:**

సమ్మక్క జన్మస్థానమైన అగ్రంపహాడ్‌లో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతరను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమగ్రంగా అభివృద్ధి చేశారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు.శనివారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ వనదేవతలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదాసి శ్రీధర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన జాతరను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమ్మక్క-సారలమ్మ దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీరు, విద్యుత్, రహదారులు. వనదేవతల దయవల్ల ప్రజలు సుఖసంతోషాలతో పాటు పాడిపంటలతో తులతూగాలని ఆయన ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రేగుల రాజు, మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ యాకుబ్ పాషా, కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆడెపు సర్వేశం, మాదాసి అనిల్, శీలం రవి, గుండాల నగేష్, ఎండి అక్తర్, రేగుల అనిల్, తిరుపతి, కందగట్ల రవీందర్, గోపు సాయిరాం, రాజేష్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పై సమీక్ష సమావేశం

**భీమదేవరపల్లి: జనవరి 24 (ప్రభాతవార్త)**

భీమదేవరపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి గౌడ్ అధ్యక్షతన ఇందిరమ్మ ఇళ్లపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. భీమదేవరపల్లి మండల ఎంపీడీవో వీరేశం హాజరై ఇందిరమ్మ లబ్ధిదారులు, తాపీ మేస్త్రీలతో సమావేశం కార్యదర్శి రాజు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, హౌసింగ్ ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు హనుమకొండ డిపోలో డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం

**జనవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:25 01 2026 ఆదివారం మధ్యాహ్నం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హనువ కొండ డిపో పరిధిలోని మండల ాలైన జమ్మికుంట, వేలేరు, అయినవోలు, పర్వతగిరి, సంగ్నే, ఖిలా వరంగల్, హనుమకొండ, హసన్పర్తి, కమలాపూర్, మరియు వరంగల్, హనుమకొండ, కాజీపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ తమ అభిప్రాయాలను, సూచనలను 8977781103 కి తెలియజేసి డిపో అభివృద్ధికి తోడ్పడవలసిందిగా డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## అమ్మవారిపేట సమ్మక్క సారక్క జాతర పనులను పర్యవేక్షించిన మడికొండ ఇన్స్పెక్టర్,పి.కిషన్

**కాజిపేట్ జనవరి24(ప్రభాతవార్త)**



మడికొండ పరిధిలో ఉన్న అమ్మవారిపేట సమ్మక్క సారక్క జాతర మడికొంఇన్స్పెక్టర్,పి.కిషన్ ఆధ్వర్యంలో ఎస్సై,పి.రాజ్ కుమార్, ఎస్సై,జ.రాజబాబు లు సిబ్బందితో కలిసి అమ్మవారిపేట సమ్మక్క జాతరను పర్యవేక్షి ంచారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా వసతులు, నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్, తాగునీరు, పరిశుభ్రత, రవాణా సౌకర్యాలను కల్పిస్తూ జాతర పనుల నిర్వహణ వంటి జాతరను నిరంతరం పర్యవేక్షి స్తున్నాము. ప్రతి పని నిర్ణీత సమయానికి ముందే పూర్తవుతుంది. జాతర జరిగే సమయంలో నిరంతర విద్యుత్, వైద్య, రవాణా సౌకర్యాల కల్పనకు ప్రత్యేక పోలీస్ బృందం పనిచేస్తున్నాయి,మడికొండ పోలీస్ సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్,జాతర కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

## నడి రోడ్డుపైనే వాహనాల పార్కింగ్

**ఇబ్బంది పడుతున్న వాహనదారులుపోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల విజ్ఞప్తి**

**ఆత్మకూర్ ప్రభాత వార్త జనవరి 24:**



ఆత్మకూరు మండల కేంద్రంలోని 163 జాతీయ రహదారిపై నడిరోడ్డుమీదే కార్లు, టాటా ఏసీలు, ట్రాలీ ఆటోలు నిలిపివేయడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మేడారం జాతరకు వెళ్లి వచ్చే భక్తుల రాకపోకలతో సాయంత్రం వేళల్లో రద్దీ విపరీతంగా పెరుగుతోంది.ఆత్మకూరు పాత బస్టాండ్ టీ స్టాళ్ల సమీపంలో వాహనాలను నడిరోడ్డుపైనే నిలిపి టీ, వాటర్, మిర్చి బజ్జీలు తింటూ సేద తీరుతున్నారని వాహనదారులు వాపోతున్నారు. దీంతో పాత బస్టాండ్ మూలమలుపు వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మృతురాలు కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



**ధర్మసాగర్ జనవరి 24 (ప్రభాతవార్త):**

ఎలుకుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన మాదాసి నిర్మల కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొలిపాక సురేశ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుడు గుండవరం మాధవ్ రావు సహాయం గా 50 కిలోల బియ్యము శనివారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ సర్పంచ్ బేరే దేవేందర్ బిఆర్ఎస్ వార్డు మెంబర్లు బెరె రూప కోటి మాదాసి స్వాతి ప్రశాంత్ గారు నాయకులు మాచర్ల రాజమ్మ మాచర్ల ఐలయ్య ధర్మసాగర్ మండల అధికార ప్రతినిధి బెరె మధుకర్ ఇంద కృష్ణ మేడి జనార్ధన్ మేడి రమేష్ మాదాసి నవీన్‌బాబు కొలిపాక రజినికాంత్ చిలుక కిరణ్ మేడి రాములు కనకం అనిల్ మాదాసి ప్రవీణ్ మెడి ఉప్పలయ్య మేడి వంశీ కొలిపాక సన్నీ కనకం హరీష్ కోలిపాక మున్నా మేడి అన్వేష్ పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలపై ఉపాధ్యాయురాలి ప్రచారం

**ప్రభాత వార్తా సుబేదారి**

:202627విద్యాసంవత్సరంలో సాంఘిక సంక్షేమ గురుకులాలతో పాటు బిసి, ట్రైబల్ వెల్ఫేర్ మరియు జనరల్ గురుకులాల్లో ప్రవేశ పరీక్ష అవగాహన కార్యక్రమంలో భాగంగా హనుమకొండ హంటర్ రోడ్డులో ఉన్న ధర్మసాగర్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ, ప్రిన్సిపాల్ సల్ల శైలజ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ కాశిబుగ్గ ప్రాంతంలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆసక్తి ఉన్న 4వ తరగతి నుంచి 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులందరూ జనవరి 25వతేదీలోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 22న జిల్లాకేంద్రాలలో పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. అలాగే గురుకుల పాఠశాలలో కల్పించే వసతులు,విద్యా ప్రమాణాలు, క్రీడలు, నాణ్యమైన ఆహారం, అనుభవం కలిగిన భోదన సిబ్బంది గురించి వివరించారు.

## డి ఆర్ ఓ కు అభినందనలు తెలిపిన టీఎన్జీవోస్

**ప్రభాతవార్త సుబేదారి:**

హనుమకొండ జిల్లా జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో టీ ఎన్ జి ఓస్ నేతలు హన్మకొండ జిల్లా రెవెన్యూ అధికారి!!డి ఆర్ ఓ. వై.వీ.గణేష్ కు ఐఏఎస్ హోదా వచ్చిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానింఛి అభినందనలు తెలియజేశారుఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, కేంద్ర సంఘం నాయకులు రామునాయక్, లక్ష్మి ్మ ప్రసాద్, జిల్లా భాధ్యులు సలీం, సురేష్,ఉదయ్,రాజేష్ ఖన్నా, భగవాన్ రెడ్డి, నటరాజ్, ప్రణయ్, వెంకటస్వామి,రాజు,రామచంద్ర య్య, రమేష్,సిద్దు, రాజీవ్ అశోక్,ప్రభాకర్,రీటర్, సాంబమూర్తి, కిరణ్,భరత్,శ్రీనివాస్,అలీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లను పుట్టనిద్దాం రక్షిద్దాం చదివిద్దాం

**భీమదేవరపల్లి: జనవరి 24(ప్రభాత వార్త)**



ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మోనిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ మోనిక మాట్లాడుతూ ఆడబిడ్డను పుట్టినిద్దం రక్షి ద్దాం చదివిద్దాం అనే నినాదంతో గర్భిణీ స్త్రీలకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి వారితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ముల్కనూర్ గ్రామంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలతో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతి, వనజ, స్వరూప, రాజు, పుష్పలత, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్తా క్యాలెండర్ ఆవిష్కరించిన సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు

**ప్రభాత వార్త జనవరి 24:**

సమాజంలో ప్రజలకు నిజమైన, నిష్పక్షపాత సమాచారం అందించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. ముఖ్యంగా వాస్తవ వార్తలతో ముందుకు సాగుతూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త పత్రిక జర్నలిజంలో ఆదర్శంగా నిలుస్తోందని ఆయన ప్రశంసించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు వార్త పత్రిక క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభమని, అందులో భాగంగా వార్త పత్రిక ప్రజా సమస్యలను నిస్పందేహంగా వెలుగులోకి తీసుకువస్తూ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని కొనియాడారు.ఎటువంటి పక్షపాతం లేకుండా, వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడమే వార్త పత్రిక ప్రధాన లక్ష్యమని, అదే కారణంగా ప్రజలలో విశ్వాసం



పెరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలను ప్రత్యేకంగా ప్రాధాన్యతతో ప్రచురిస్తూ, ప్రజల గొంతుకగా వార్త పత్రిక నిలుస్తోందని సర్పంచ్ అభినందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వార్త పత్రిక చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే నిజాయితీ, బాధ్యతతో జర్నలిజం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జనం సాక్షి రిపోర్టర్ కోల రాజేందర్ గౌడ్, దిశ రిపోర్టర్ వంగేటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వాహనం వద్దు ఆర్టీసీ బస్సు ముద్దు

**మంత్రి పొన్నం ప్రభాకర్**



**జనవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ప్రైవేటు వాహనాలు వద్దు ఆర్టీసీ బస్సు ముద్దు అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం మేడారంలో 50 ఎకరాల స్థలంలో జాతర కొరకు తాత్కాలికంగా ఏర్పాటుచేసిన బస్ స్టేషన్ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరకు ఆర్టీసీ బస్సులను ప్రయాణించాలని ఆర్టీసీ బస్సు వల్ల సుఖ ప్రయాణం మరియు ప్రమాద రహితంగా ఉంటుందని. ప్రైవేట్ వాహనాల వల్ల ఎక్కువ ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున జాతరకు వచ్చే భక్తులు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించాలని అన్నారు. ఆర్టీసీ బస్సులు అమ్మవారి గద్దెలకు సమీపం వరకు నడుస్తాయని, ప్రైవేటు వాహనాలు కొన్ని కిలోమీటర్ల దూరంలో ఆపడం జరుగుతుందని అన్నారు. ప్రధానంగా తమ ప్రభుత్వ ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం అమలులో దేశంలోనే మొదటి



స్థానంలో ఉందని మహిళలందరూ లక్షలాదిగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి మహాలక్ష్మి పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో నిబద్ధత కలిగిన డ్రైవర్లు, కండక్టర్లు ఉన్నారని, ఆర్టీసీ బస్సులో ప్రయాణం క్షేమంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా మేడారం విచ్చేసిన సీతక్క మాట్లాడుతూ ప్రజలందరూ ఆర్టీసీ ని ఆదరించాలని, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని, ముఖ్యంగా ఆడబిడ్డలు మహాలక్ష్మి పథకంతో ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి అమ్మవారిని దర్శించుకొని క్షేమంగా తిరిగి తమ గమ్యస్థానాలకు వెళ్ళవచ్చని అన్నారు. త్వరలోనే ఏటూరు నాగారం డిపోను ప్రారంభించబోతున్నట్లు తెలియజేశారు. మేడారంలో క్యూ లైన్ లో ఓపెనింగ్ కి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్కలతోపాటు ఎంపీ బలరాం జాకర్, ట్రాన్స్పోర్ట్ కమిషనర్, ములుగు జిల్లా కలెక్టర్, ములుగు జిల్లా ఎస్పీ, ఆర్టిసి మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, సోలమన్ లతోపాటు వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను, సిటిఎం ఎం.ఎస్.సి అంచారి శ్రీధర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రనాథ్ సింగ్, డిపో మేనేజర్లు ధరమ్ సింగ్, రవి చందర్, రాంప్రసాద్, స్వాతి, పద్మావతి, కరీంనగర్ జోన్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ రవీందర్ లతోపాటు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ బాలికా దినోత్సవం

**జనవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే ర్యాలీ నిర్వహించబడింది. ఈ అవగాహన ర్యాలీ కూరపాటి హాస్పిటల్ నుండి ప్రారంభమై హనుమకొండ ప్రెస్ క్లబ్ వరకు సాగింది. ఈ ర్యాలీని ఐఎంఏ బాధ్యులు డా. మన్ మోహన్ రాజు గారు ప్రారంభించారు.ర్యాలీ అనంతరం ప్రెస్ క్లబ్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. పల్లేపాడు దామోదర్ గారు జ్యోతి ప్రజ్వలనతో "ముద్దుబిడ్డ" కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న బేటీ బచావో జన్ ఆందోళన్ వ్యవస్థాపకులు డా. గణేష్ రాఖ్ మాట్లాడుతూ బాలికల సంరక్షణ, విద్య, సాధికారత పట్ల సమాజం బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా డా. కూరపాటి రమేష్ మాట్లాడుతూ ఇద్దరు ఆడపిల్లలు ఉన్న కుటుంబాల్లో ఒక బాలికకు సుకన్య సమృద్ధి యోజన పథకం కింద నమోదు చేసి, ఒక నెల ప్రీమియాన్ని కూరపాటి ఫౌండేషన్ తరపున చెల్లిస్తామని ప్రకటించారు. అలాగే, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులను సన్మానించారు. అనంతరం




డా. రాధిక కూరపాటి మాట్లాడుతూ, కూరపాటి హాస్పిటల్‌లో ఆడపిల్ల జన్మిస్తే పూర్తి హాస్పిటల్ చార్జీలు ఉచితంగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసీడబ్ల్యూసీ మాజీ చైర్మన్ మండల పరశురాములు,డా. సాంబమూర్తి (ఎన్ఎంఏ బాధ్యులు),కె. భారతి (అసిస్టెంట్ కమిషనర్ – కార్మిక శాఖ),డా. పారికి సుధాకర్ (సీడబ్ల్యూసీ మెంబర్),డా. సీతారాములు (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్),డా. సంధ్యారాణి (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్),రాణి (ఐసిడిఎస్ సూపర్వైజర్),రజిత రాణి (డీఎంసీ – మేప్మా) హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగాబందోబస్తు నిర్వహించిన పోలీసు అధికారులు

**కాజీపేట్ జనవరి24(ప్రభాతవార్త)**



ముందస్తు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాజీపేట రైల్వే స్టేషన్ నందు ఆర్పిఎఫ్ అడిషనల్ ఎస్పీ,ఆర్.సుభాష్ ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్,చటర్జీ, కాజీపేట ఇన్స్పెక్టర్,సుధాకర్ రెడ్డి, జీఆర్పి ఎస్సై,అభినవ్, పోలీసు సిబ్బందితో కఠిన భద్రతా చర్యలు. క్షుణ్ణంగా తనిఖీలు, అనుమానితులపై నిఘా వంటి ముందస్తు డాగ్ స్క్వాడ్ సిబ్బంది,చెక్ చేయడం వంటి చర్యలు చేపడుతున్నారు.

## ఇకపై బాధితుల ఇంటివద్దే ఎఫ్ ఐ ఆర్ నమోదు హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్



**జనవరి 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ పోలీస్ డిపార్ట్మెంట్ వారు కొత్తగా ప్రవేశపెట్టిన సిటిజెన్ సెంట్రిక్ అప్రోచ్ (సిసిఏ) లో భాగంగా బాధితుల ఇంటి వద్దకే వెళ్లి అక్కడే ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారి ఇంటి దగ్గరే స్టేట్మెంట్ రికార్డ్ చేసే విధంగా అమలు చేయాలని వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో షెడ్యూల్ కులాలకు చెందిన ఒక గర్భిణి మహిళ ఫిర్యాదు అందడంతో వెంటనే హన్మకొండ సిఐ మచ్చ శివకుమార్ మరియు ఎస్ఐ పరశురాములు ఫిర్యాదురాలు ఇంటికి వెళ్లి అక్కడే పిటిషన్ రాసి ఆమెకు ఇంటివద్ద ఎఫ్ ఐ ఆర్ అప్పగించి స్టేట్మెంట్ రికార్డు చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా మహిళా బాధితులు వేధింపులకు గురైన కేసులో గాని, హత్యా గాని, హత్య ప్రయత్నం బాధితులు గాని మహిళలు ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా బయటకు రాలేని పరిస్థితిలో ఉంటే పోలీసు వారికి తెలియజేస్తే పోలీసులు ఇంటికి వచ్చి ఫిర్యాదు స్వీకరించి ఎఫ్ఐఆర్ ఇంటి వద్దనే ఇచ్చి స్టేట్మెంట్ రికార్డు చేస్తామని తెలిపినారు.

## సీఎం రేవంత్ రెడ్డివి డైవర్షన్ పాలిటిక్స్.. లీకుల పేరిట ఓ డ్రామా..

**శాయంపేట,జనవరి 24,(ప్రభాత వార్త)**

ఫోన్ ట్యాపింగ్ పేరిట, సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి హాజరై మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటి హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందన్నారు. ప్రజలకు ఆశలు కల్పించి, ప్రజల జీవితాలను మారుస్తామని నమ్మించి అధికారంలోకి వచ్చి, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని ప్రజలను మభ్యపెట్టారు. ప్రజలు నమ్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం కల్పించారు. కానీ ఈరోజు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ కొనసాగిస్తున్నదని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కడితే దానిమీద ఎంక్వయిరీలు, ఎలక్ట్రిసిటీ కడితే దాని మీద ఎంక్వయిరీ , హైదరాబాదు ప్రాధాన్యత పెంచడానికి ఈ ఫార్ములా కార్ రేస్ పెడితే దాని మీద ఎంక్వయిరీ, ఈరోజు ఫోన్ ట్యాపింగ్ ఎంక్వయిరీలు చేస్తున్నారని ఎద్దేవేశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందక ప్రభుత్వం మీద కోపంతో ఉన్నారని అన్నారు. రేపు జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో ప్రజల చేతిలో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని పేర్కొన్నారు...